01ATP22F_01ATP22F.qxd 22-04-2023 PM 10:44 Page 1

ముస్లిం సోదరులకు ఈద్‌ముభారక్ తెలుపుతున్న ఎమ్మెల్యే , మున్సిపల్ చైర్‌పర్సన్, సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్న సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ, అత్తార్

అనంతపురం/శ్రీ సత్యసాయి

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

ఆదివారం 23 ఏప్రిల్ 2023 పేజీలు : 04

ఆధ్యాత్మికం, దానధర్మాల కలబోత రంజాన్

కదిరి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

అద్యాధ్మికం, దైవచింతన, ధానదర్మాల కలబోత రంజాన్ పండుగ పర్వదినం అయిందని కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్ధారెడ్డి పేర్కొన్నారు. రంజాన్ పండుగ సందర్భంగా శనివారం ఎమ్మెల్యే సిద్ధారెడ్డి ముస్లిం సోదరులతో కలిసి ఈద్గాలో సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. పార్టీలకు అతీతంగా ఆలింగనం చేసుకుని ఈద్‌ముభారక్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ రంజాన్ పండుగ మతసామరస్యానికి మంచి మనసుకు సర్వమానవ సమానత్వానికి కరుణకు దాతృత్వానికి ప్రతీక అని అన్నారు. అల్లా దీవెనలతో అందరికి శుభం కలగాలన్నారు. క్రమశిక్షణ, ధార్మిక చింతనల కలయికే రంజాన్ మాస విశిష్టత అని, దివ్యఖురాన్ అవతరించిన ఈ మాసంలో కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ పండుగ ముంగింపు వేడుక అని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రార్థనల్లో మాజీ ఎంపి కర్నల్ నిజాముద్దీన్, మున్సిపల్ చైర్ పర్సన్ పరికి నజిమున్నిసాసాదిక్, వాల్మీకి పవన్‌కుమార్‌రెడ్డి, మాజీ ప్రభుత్వ విప్ అత్తార్ చాంద్‌బాష, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామక్రిష్ణ, జిల్లా కార్యదర్శి వేమయ్యయాదవ్, బిజెపి జిల్లా అధ్య క్షుడు వజ్ర భాస్కర్‌రెడ్డి, వార్డు కౌన్సిలర్లు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు.

అందరి జీవితాల్లో సుఖసంతోషాలు వెల్లివిరియాలి

- రంజాన్ ప్రత్యేక ప్రార్థనల్లో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి,
- ఈద్గా మైదానంలో సామూహిక ప్రార్థనలు నిర్వహించిన వేలాది ముస్లిం సోదరులు

ఈద్గాలో సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

ఉరవకొండ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

ప్రజలందరి జీవితాల్లో సుఖ సంతోషాలు వెల్లివిరిసేలా అల్లా చల్లగా చూడాలని ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి ఆకాంక్షించారు.

పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా శనివారం పట్టణంలోని బళ్లారి రోడ్డులోగల ఈద్గా మైదానంలో జరిగిన సామూహిక ప్రత్యేక ప్రార్థనల్లో వేలాది మంది ముస్లిం సోదరులతో కలిసి వారు ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు అక్కడ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ తొలుత నెల రోజులపాటు కఠిన ఉపవాస దీక్షలు చేసిన ముస్లిం సోదరులందరికీ ఈద్ ముబారక్ తెలిపిన వారు ఏ మతమైనా, ఏగ్రంధమైనా మంచిగా ఉండు, మంచిని పెంపొందించు తోటివారికి సాయపడు అని సూచిస్తుందని పేర్కొన్నారు. మతపెద్ద కతిబ్‌సాబ్ వారికి రంజాన్ సందేశానిచ్చారు. కాగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా యుపీఎస్ సీఐ వి.హరినాథ్, ఎస్‌ఐ టి.పి.వెంకటస్వామి ఆధ్వర్యంలో సిబ్బంది గట్టి బందోబస్తు నిర్వహించింది. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా రంజాన్ వేడుకలు

- దాతృత్వం, ధార్మిక చింతనల కలయిక రంజాన్
- అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి

రంజాన్ శుభాకాంక్షలు తెలియచేస్తున్న ఎమ్మెల్యే అనంత

అనంతపురం సిటి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

పవిత్ర రంజాన్ పండుగను అనంతపురం నగరంలో ముస్లింమైనార్టీలు ఘనంగా నిర్వహించారు. నగరంలోని హౌసింగ్ బోర్డు ఈద్గా మైదానంలో ముస్లింమైనార్టీలు పెద్ద ఎత్తున తరలివచ్చి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు ఖురాన్ విశిష్టతను తెలియచేశారు. ప్రతి ఒక్కరు ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఈద్‌ముభారక్ తెలుపుకున్నారు. ఈద్గా మైదానం వద్దకు అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి వెళ్లి ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియచేశారు. ముస్లింమైనార్టీలను ఆత్మీయ ఆలింగనం చేసుకుని అందరికి మంచి జరగాలని ఆకాంక్షించారు. అల్లా దీవెనలతో సమస్తమానవాలికి సకలశుభాలు జరగాలని ఆక్షాంక్షించారు. ధాతృత్వం, ధార్మిక చింతన కలయిక రంజాన్ మాసం అని పేర్కొన్నారు. అదే విధంగా హిందూపురం ఎంపి గోరంట్ల మాధవ్, నగర మేయర్ మహమ్మద్ వసీం, మార్కెట్ యార్డు

ప్రార్థనలు చేస్తున్న ముస్లింసోదరులు

చైర్మెన్ ఫయాజ్, రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్‌కార్పోరేషన్ డైరకట్టర్ గౌస్ భేగ్, జిల్లా వక్ఫ్‌బోర్డు చైర్మెన్ రిజ్వాన్, జిల్లా వైసిపి అధ్యక్షులు సైపుల్లా బేగ్ తదితరులు ఈద్గా మైదానంలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీసులు ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేశారు.

లేపాక్షి శిల్పకళ అద్భుతం

- భువనేశ్వర్ పీఠాధిపతి కమలానందభారతిస్వామి

ఆలయ చరిత్ర తెలుసుకుంటున్న స్వామీజీ



స్వామీజీతో స్థానికులు

లేపాక్షి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

లేపాక్షి శిల్పకళ అద్భుతంగా వుందని భువనేశ్వర్ పీఠాధిపతి కమలానందభారతిస్వామి అన్నారు. శనివారం లేపాక్షి దుర్గా పాపనాశేశ్వర వీరభద్రస్వామి దేవాలయాన్ని స్వామీజీ సందర్శించారు. ఆయనకు ఆలయ అర్చకులు లక్ష్మీనరసింహశర్మ, శ్రీనివాసులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఆలయ అర్చకులు దేవాలయంలోని శాసనాలు, చవితి వినాయకుడు, ఏడు శిరస్సుల నాగేంద్రుడు, అసంపూర్తి కళ్యాణమండపంలోని శివపార్వతుల కళ్యాణఘట్టం, సీతమ్మపాదం, తైలవర్ణచిత్రాల చరిత్రను స్వామీజీకి వివరించారు. నాట్యమండపంలో వేలాడే స్తంభాన్ని చూసి ఆశ్చర్యం వ్యక్తం చేశారు. అనంతరం దుర్గా పాపనాశేశ్వర వీరభద్రస్వామిలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామీజీని ఆలయ అతిథి మర్యాదలతో సత్కరించి మెమెంటోను అందచేశారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ 500 సంవత్సరాల చరిత్ర కలిగిన దేవాలయాన్ని చూసి ఆంధ్రప్రదేశ్‌లోనే ముఖ్యమైన చరిత్ర కలిగి వుందని స్వామీజీ తెలిపారు. ఇలాంటి హిందూ దేవాలయాలను కట్టడాలను కాపాడుకోవాల్సిన బాధ్యత కూడా హిందువులపై వుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ సీడ్స్ బోర్డు మెంబర్ రమేష్‌రెడ్డి, ఛత్రపతి శివాజీ సేవాట్రస్ట్ అధ్యక్షులు చలపతి, లేపాక్షి బిజెపి మండల అధ్యక్షులు బద్రి, ప్రధాన కార్యదర్శి నరసింహమూర్తి, జిల్లా నాయకులు వెచ్చెం రవి, నిరుగంటి అంజి, గోవిందురెడ్డి, చంద్రశేఖర్, జెఎసి నాయకులు రామాంజినేయులు, రాముస్వామి, భజరంగ్‌దళ్ కార్యకర్తలు, హిందూ బంధువులు, తదితరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

10వ తగరతి మూల్యాంకన కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్సీ

ఎమ్మెల్సీరామచంద్రారెడ్డిని సన్మానిస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

శ్రీసత్యసాయిజిల్లా, ఏప్రిల్ 22, ప్రభాతవార్త ప్రతినిధి:

శ్రీసత్యసాయి జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన కొత్తచెరువులోని బాలుర ఉన్నత పాఠశాల యందు నిర్వహిస్తున్న 10వ తరగతి పరీక్షా పత్రాల మూల్యాంకనాన్ని పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎం.వి.రామచంద్రారెడ్డి శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న వసతులను ఉపాధ్యాయులను అడిగి తెలుకోవడమే కాకుండా జిల్లా విద్యాశాఖలో ఎలాంటిలోపాలు లేకుండా చూడాలని కోరారు. మూల్యాంకనం చేసే ఉపాధ్యాయుల రెమ్యునరేషన్‌ను విద్యాశాఖ మంత్రితో మాట్లాడి పెంచడం జరిగిందన్నారు. అనంతరం డిఇఓ కార్యాలయం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో పలువురు ఉపాధా ్యయులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు తమ సమస్యలను తెలియజేశారు. అనంతరం ఆయనను డిఇఓ సిబ్బంది, ఉపాధ్యాయ సంఘాలు, వైఎస్ఆర్‌టిఎఫ్ నాయకులు అశోక్‌కుమార్ రెడ్డి, మధుసూధన్ రెడ్డి, పిఆర్‌టియు నాయకులు విష్ణువర్ధన్ రెడ్డి, రజనీకాంత్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, ఎపిపియుస్ఎంఎ నాయకులు పి.పుల్లారెడ్డి, ప్రభాకర్,రవీంద్రారెడ్డి, ఎస్‌టి, ఎస్‌సి, ఎంఇఓ, హెచ్ఎం అసోసియేషన్ నాయకులు ఎస్.గోపాల్ నాయక్, బి.గోపాల్ నాయక్ తదితరులు కలసి సన్మానించారు.

రిటైర్డ్ అయినా విధులకు...!

- ఇదీ బీసీ కార్పొరేషన్ ఈడీ నాగముని తీరు

- ఆయన్ను వెంటనే రిలీవ్ చేయాలని కలెక్టర్‌కి ప్రభుత్వం ఆదేశం - బీసీ వేల్ఫేర్ డీడీకి ఈడీ బాధ్యతలు అప్పగింత

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగుల పదవీ విరమణ వయసును ప్రభుత్వం రెండేళ్లు పెంచింది. కానీ కార్పొరేషన్ ఉద్యోగులకు మాత్రం పెంచలేదు. దీంతో కార్పొరేషన్ ఉద్యోగులు ఆరవై సంవత్సరాలకే పదవీ విరమణ పొందాల్సివుంది. కానీ ఓ కార్పొరేషన్ ఈడీ మాత్రం గత నెలాఖర్‌కి పదవీ విరమణ పొందాల్సి ఉండగా...రిలీవ్ కాకుండా ఇరవై రోజులకు పైగా విధులకు హాజరుకావడం గమనార్హం.

శుక్రవారం విధులకు హాజరైన ఈడీ నాగముని

ఉమ్మడి అనంతపురం జిల్లా బీసీ కార్పొరేషన్ ఈడీగా నాగముని పనిచేస్తున్నారు. ఇటీవల ప్రభుత్వం అన్ని ప్రభుత్వ శాఖల ఉద్యోగులకు పదవీ విరమణ వయసు 60 నుంచి 62 ఏళ్లకు పెంచడం జరిగింది. ఆర్థిక ఇబ్బందుల వలన కార్పొరేషన్ ఉద్యోగులకు పదవీ విరమణ వయసును ప్రభుత్వం పెంచలేదు. దీంతో ఆ ఈడీ గత నెల మార్చికి పదవీ విరమణ పొందాల్సివుంది. కానీ ఆయన తనకు ఇతర శాఖల ఉద్యోగులతో పాటు పదవీ విరమణ వయసును రెండేళ్లు పెంచాలని కోర్టును ఆశ్రయించారు. ఆయన ఫిటిషన్‌ను కోర్టు పరిశీలించి ఉద్యోగంలో కొనసాగించాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఆ ఉత్తర్వులపై ప్రభుత్వం కౌంటర్ ఫైల్ చేసింది. ఆర్థిక కారణాల వలన కార్పొరేషన్ ఉద్యోగులకు పదవీ విరమణ వయసు పెంచలేదని ప్రభుత్వం కోర్టుకి తెలిపింది. ప్రభుత్వం దాఖలు చేసిన కౌంటర్ ఫైల్‌ని కోర్టు క్షణంగా పరిశీలించి ఆయన కొనసాగింపును రద్దు చేసింది. అప్పుడు ప్రభుత్వం కూడా ఆ ఈడీని వెంటనే రిలీవ్ చేసి అదనపు బాధ్యతలను మరొకరికి అప్పగించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశిస్తూ గత వారం క్రితమే ఉత్తర్వులు కలెక్టరేట్‌కు వచ్చాయి. ఈ విషయాన్ని ఆ ఈడీ ముందే తెలుసుకుని కలెక్టరేట్ ఉద్యోగులను కూడా పక్కదారి పట్టించడానికి ప్రయత్నించినట్లు సమాచారం. ఆయన ప్రయత్నం ఫలించలేదు. ఆఖరికి ఆ ఈడీని వెంటనే రిలీవ్ చేస్తూ బీసీ

ఈడీగా బాధ్యతలు స్వీకరిస్తున్న డీడీకి శుభాకాంక్షలు తెలియజేస్తున్న సిబ్బంది

కార్పొరేషన్ ఈడీ (ఎఫ్ఏసీ) బాధ్యతలను బీసీ వేల్ఫేర్ డీడీ ఖుష్బూ కొరాఠికి అప్పగిస్తూ జిల్లా కలెక్టర్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. అందులో భాగంగా డీడీ శనివారం బీసీ కార్పొరేషన్ కార్యాలయానికి వెళ్ళి ఈడీగా బాధ్యతలు స్వీకరించారు. ఈ విషయం తెలుసుకున్న ఆ ఈడీ బాధ్యతలు అప్పగించడానికి కార్యాలయానికి రాకపోవడంతో ఉద్యోగులే ఆయన ఇంటికి వెళ్ళి సంబంధిత ఫైల్స్‌పై సంతకాలు పెట్టించుకువచ్చారు. అయితే ఆయన ప్రభుత్వ ఆదేశాలను పాటించకుండా కోర్టుకు వెళ్ళి పదవీ విరమణ వయసు ముగిసినప్పటికీ అదనంగా ఇరవై రోజులు కార్యాలయానికి వచ్చి విధులు నిర్వర్తించడం గమనార్హం. ఆయన తీరుపై ప్రభుత్వం ఏమైనా శాఖపరమైన చర్యలు తీసుకుంటుందా? లేదా? అన్నది ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. అంతే కాకుండా ఆయన ఈ విషయంపై మరలా కోర్టును ఆశ్రయిస్తారా? లేదా? అన్నది కూడా తెలియాల్సివుంది.

రాష్ట్రంలో అరాచకపాలన

- చరిత్రలో చూడని దౌర్భాగ్యపు ప్రభుత్వం వైసీపీప్రభుత్వం - ప్రతిపక్షనేతపై రాళ్లు రువ్వడం సిగ్గుచేటు
- క్యాబినెట్ మంత్రి చొక్కావిపి రోడ్లపైకి రావడం దేనికి సంకేతం - శ్రీసత్యసాయిజిల్లా తెదేపా అధ్యక్షులు బి.కె.పార్థసారథి

పెనుకొండ ఏప్రిల్22 ప్రభాతవార్త

రాష్ట్రంలో అరాచకపాలన సాగుతోందని శ్రీసత్యసాయిజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బి.కె.పార్థసారథి అన్నారు. తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షులు నారాచంద్రబాబునాయుడుపై మంత్రి ఆదిమూలపు సురేష్ ప్రవర్తించిన తీరు, వైకాపా శ్రేణులు భద్రతా సిబ్బందిపై రాళ్ల దాడిని ఆయన తీవ్రంగా ఖండిస్తు ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రం చరిత్రలో ఎప్పుడు చూడని దౌర్భాగ్యకరమైన పరిస్థితులను అరాచక వైసీపీ ప్రభుత్వంలో చూడాల్సివస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతిపక్ష నాయకుడి కాన్వాయ్‌పై రాళ్ల విసరడం, భద్రతా సిబ్బంది తలలు పగలగొట్టడం ఎప్పుడైనా చూశామా? అంటూ ప్రశ్నించారు. కేబినెట్ మంత్రి చొక్కా విప్పేసి రోడ్లపైకి వచ్చి ప్రజలకు ఏం సందేశమిస్తున్నారన్నారు. మంత్రి చొక్కావిప్పడం అంటే

జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం కూడా బట్టలిప్పేసినట్టేనని ఎద్దేవా చేశారు. మైఎస్ రాజశేఖర్‌రెడ్డి, షర్మిలలు పాదయాత్ర చేశారు. ఏనాడైనా ఇలాంటి దురదృష్టకర ఘటనలు చూశామా అని అన్నారు. కుప్పంలో దాడి చేశారు. టిడిపి కేంద్ర కార్యాలయాన్ని ధ్వంసం చేశారు. ఇప్పుడు జెడ్‌ప్లస్ భద్రతలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి ఇంటిపైకి దాడికి ప్రయత్నించారు. అసలు ఈ రాష్ట్రం ఏమైపోతోంది. బీహార్, ఉత్తరప్రదేశ్‌ల కంటే ధారుణంగా ఏపీలో పరిస్థితులు దిగజారిపోతుండటం బాధకరం అని ఆయన పేర్కొన్నారు. హత్యలు, దౌర్జన్యాలు, అరాచకాలు మీ సైకో మనస్తత్వ ఆకలి తీర్చలేదా? అని వాపోయారు. యర్రగొండపాళెం ఘటనపై ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి సిగ్గుతో తలదించుకోవాలని, రాష్ట్ర ప్రజలకు క్షమాపన చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

సీయం గారు..హంద్రీనీవా కాలువ వెడల్పు హామీ ఏమైంది..?! 4 రాజకీయంగా ఎదుర్కొనలేక దాడులకు పాల్పడుతున్న వైకాపా - మాజీ మంత్రి పల్లె

06ATP27_06ATP27.qxd 22-04-2023 PM 10:46 Page 1

రాకెట్ల నారాయణరెడ్డి స్మారక క్రికెట్ టోర్నీ విజేత చాబాల

-బహుమతులు అందించిన మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, యువనేత వై.ప్రణయ్‌రెడ్డి-విన్నర్స్ జట్టుకు రూ.50వేలు, రన్నర్స్ జట్టుకు రూ.25వేల బహుమానం

టోర్నీ విజేత చాబాల జట్టుకు ట్రోఫీ అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, వైసీపీ యువజన విభాగం జోనల్ అధ్యక్షులు వై.ప్రణయ్‌రెడ్డి

ఉరవకొండ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : దివంగత కమ్యూనిస్టు నేత దివంగత రాకెట్ల నారాయణరెడ్డి స్మారక క్రికెట్ టోర్నీ విజేతగా చాబాల జట్టు నిలిచింది. గత నెల 28వ తేదీ నుంచి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల క్రీడామైదానంలో టెన్నిస్‌బాల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభంకాగా 108 జట్లుకు 26 రోజులు మ్యాచ్‌లు కొనసాగాయి. శనివారం స్థానిక ఎస్.కె.ఉన్నత పాఠశాల క్రీడామైదానంలో ఆధ్యంతం ఉత్కంఠ భరితంగా ఉరవకొండ-చాబాల జట్ల మధ్య ఫైనల్ మ్యాచ్ జరుగగా చాబాల జట్టు టోర్నీ విజేతగా నిలిచింది. బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, వైసీపీ యువజన విభాగం జోనల్ అధ్యక్షులు వై.ప్రణయ్‌రెడ్డి, యుపీఎస్ సీఐ వి.హరినాథ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. టోర్నీ విన్నర్స్‌గా నిలిచిన చాబాల జట్టుకు 50వేల రూపాయల నగదుతోపాటు కప్పు, రన్నర్స్‌గా నిలిచిన ఉరవకొండ జట్టుకు 25వేల రూపాయలు నగదు, కప్పును, ఇరుజట్లలోని క్రీడాకారులకు వ్యక్తిగత మెడల్స్ అందజేశారు. ఈ సందర్భంగా వై.విశ్వేశ్వరరెడ్డి, వై.ప్రణయ్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఏడాది రాకెట్ల నారాయణరెడ్డి మెమోరియల్ క్రికెట్ టోర్నీ నిర్వహించి గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించడం జరుగుతోందన్నారు. దాదాపు నెలరోజులపాటు పోటీలు నిర్వహించడం సామాన్యమైన విషయం కాదని టోర్నీ నిర్వాహకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉరవకొండ, విడపనకల్లు ఎంపీపీలు చందా చంద్రమ్మ, కరణం పుష్పావతి, జెడ్పీటీసీ ఏ.సి.పార్వతమ్మ, సర్పంచ్ మీనుగలలిత, ఉప సర్పంచ్ జి.వన్నప్ప, వైస్ ఎంపీపీ యం.నరసింహులు, ఉరవకొండ, ఆమిద్యాల పీఏసీఎస్ చైర్మెన్లు వడ్ల షేక్షావలి, బి.తేజోనాథ్, కో ఆప్షన్ సభ్యుడు పామిడి సలీమ్, ఎంబీసీ, బెస్త, కురుబ కార్పొరేషన్ల డైరెక్టర్లు జోగి వెంకటేష్, కె.వి.రమణ, కె.గోవిందు, పెన్నహోబిళం దేవస్థానం మాజీ ఛైర్మెన్ యం.అశోక్‌కుమార్, మాజీ జెడ్పీటీసీ ఎస్.తిప్పయ్య, మాజీ ఎంపీపీ ఏ.సి.ఎర్రిస్వామి, వార్డు సభ్యులు వశకేరి మల్లికార్జున, పద్మావతి, శర్మన్, పంచాయతీరాజ్ విభాగం జిల్లా అధ్యక్షులు యం.బసవరాజు, జేసీఎస్ కన్వీనర్ బి.ఆసీఫ్, టోర్నీ మేనేజ్‌మెంట్ సింగాడి ధనరాజ్, వడ్ల సలీమ్, ఆర్గనైజర్లు తాజుద్దీన్, లక్ష్మణ , వంశీ, సంతోష్, జోగి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి

కన్నులపండువగా శ్రీవారి ప్రాకారోత్సవం

-శ్రీ లక్ష్మినరసింహస్వామి వారికి ప్రత్యేక పూజలు

శ్రీవారి ప్రాకారోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

ఉరవకొండ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళంలో వెలసిన శ్రీ లక్ష్మినరసింహస్వామి ఆలయంలో స్వస్తిశ్రీ శోభకృత్‌నామ సంవత్సరం వైశాఖ బహుళ విదియ శనివారం సాయంత్రం శ్రీవారి ప్రాకారోత్సవం కన్నుల పండువగా జరిగింది. ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ ఆధ్వర్యంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ నృసింహస్వామి ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి శోభాయమానంగా తీర్చిదిద్దిన పల్లకీలో కొలువుదీరి చ్చిన ప్రధానాలయం చుట్టూ ప్రదీక్షిణ నిర్వహించారు. జిల్లా నలుమూలల నుండే కాకుండా కర్నాటక ప్రాంతం నుండి కూడా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చి శ్రీవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఉరవకొండలో పర్యటించిన సత్యసాయి సంస్థల అఖిల భారత అధ్యక్షులు నిమిష్ పాండ్య

-బాబా ధ్యానం చేసిన బాలసాయి మందిరంలో ప్రత్యేక పూజలు

బాలసాయిబాబా మందిరంలో పూజల్లో పాల్గొన్న సత్యసాయి సంస్థల అఖిల భారత అధ్యక్షులు నిమిష్‌పాండ్య తదితరులు

ఉరవకొండ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : సత్యసాయి సంస్థల అఖిల భారత అధ్యక్షులు నిమిష్ పాండ్య బృందం శని వారం ఉరవకొండలో పర్యటించింది. మరో రెండేళ్లలో బాబా శతజయంతి ఉత్సవాలను నిర్వహించనున్న నేపధ్యంలో బాబా చిన్నతనం విద్యాభ్యాసం సాగించిన ఉరవకొండలో బృందం పర్యటన విశిష్టతను సందరించుకొంది. పట్టణంలోని సత్యసాయిబాబా గురుచరణ భజన మందిరానికి చేరుకున్న సత్యసాయి సంస్థల అఖిల భారత అధ్యక్షులు నిమిష్‌పాండ్య, ఎడ్యుకేషన్ విభాగం జాతీయ సమన్వయకర్త కమలా పాండ్య, సేవా విభాగం జాతీయ సమన్వయకర్త శశిబాల, రాష్ట్ర సమన్వయకర్త కోటేశ్వరావు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మణ్‌రావు, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రావు తదితరుల బృందం భజన మందిరం ఆవరణంలో బాబా చిన్నతనంలో ధ్యానం చేసిన రాతి గుండుకు నిర్మించి ఆలయాన్ని సందర్శించి బాలసాయి బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించి గేయాలు ఆలపించి, భజన నిర్వహించారు. అనంతరం సత్యసాయి ఆరాధనోత్సవాల్లో భాగంగా ఉరవకొండ ప్రాంతంలోని 40 మంది పేదలకు వస్త్రదానం నిర్వహించారు. అనంతరం వారు బాబా చిన్నతనంలో నివశించిన స్థానిక పాండురంగ స్వామి ఆలయంవద్దగల ఇంటిని, బాబా విద్యాభ్యాసం సాగించిన ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాలను, బాబా కూర్చొన్న తరగతి గదిని, నాటి హాజరుపట్టిను, బాబా ఎక్కువగా గడిపిన చెరువుకట్ట సుంకలమ్మ ఆలయాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి సంస్థల పూర్వ రాష్ట్ర అధ్యక్షులు నలబాల ఆంజినేయులు, జిల్లా అధ్యక్షులు కె.రామచంద్రమూర్తి, పూర్వ జిల్లా అధ్యక్షులు రామాంజనప్ప, సత్యసాయి సేవా సమితి కన్వీనర్ దాశెట్టి రామాంజినేయులు, పొట్టాపాడు భజన మండలి కన్వీనర్ నరసింహారెడ్డి, సేవాదల్ కో ఆర్డినేటర్ రత్నమ్మ, బాలవికాస్ గురువు విజయప్రభ, యూత్ కో ఆర్డినేటర్ సునిత, సభ్యులు దండా జయరామ్ తదితరులు పాల్గొన్నారు.

పిశివరంలో మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం

మానమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం దృశ్యం

అమరాపురం,ఏప్రిల్ 22 ప్రభాతవార్త: మండల పరిధిలో పిశివరం గ్రామము నందు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని శనివారం నిర్యహివచగా ఇందులో ముఖ్యా అతిదులుగా ఏంపిపి ఈరన్న,వైస్ ఏంపిపి క్రిష్ణమూర్తి పాల్గోన్నారు. అదేవిదంగా సీనియర్ నాయకులు మంజునాథ్, అంబరీష్ బాబు,రంగప్ప,రంగనాథ్,గోవిందప్పలు పాల్గోన్నిరు.ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వేల్లి జగన్ చేపట్టిన సంక్షేమ పతకాలను వివరించి ప్రజల నుండి వివరాలు సేకరించారు.అనంతరం ఏంపిపి మాట్లడుతూ రాష్ట్రం అభివృద్ది చేందాలంటే మరలా జగనే సీఏం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైకాపా ముఖ్యనాయకులు,వాలెంటర్లు గృహసారదులు పాల్గోన్నారు.

మసీదు నిర్మాణం కోసం ఎంపిపి కరణం పుష్పావతి ఆర్థికసాయం

ఆర్థిక సాయం అందచేస్తున్న దృశ్యం

విడపనకల్లు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : మండలంలోని గడేకల్లు గ్రామంలో ముస్లింల పర్వదినం రోజుల్లో మత ప్రార్థనలు చేసుకోవడానికి ఉన్న మసీదు నాలుగు లైన్ల రహదారి రావడంతో గత నాలుగు సంవత్సరాల క్రితం తొలగించడం జరిగింది. అప్పటి నుండి ముస్లింలు ప్రార్థనలు చేసుకోవడానికి స్థలం లేకపోవడంతో ప్రభుత్వ అధికారులతో మాట్లాడి గ్రామంలోని గ్రామ సచివాలయం-2 పక్కన వున్న స్థలాన్ని కేటాయించారు. మసీదు నిర్మాణం కొరకు తన వంతు సాయంగా విడపనకల్లు ఎంపిపి కరణం పుష్పావతి శనివారం రంజాన్ పర్వదినం పురస్కరించుకుని లక్ష రూపాయలను విరాళంగా అందచేశారు. ఈ సందర్భంగా ముస్లిం మతపెద్దలు ఎంపిపి, కుటుంబసభ్యులు సుఖసంతోషాలతో సిరిసంపదలతో వుంటూ మండల ప్రజలకు అభివృద్ధిలోను సంక్షేమంలోను అండగా వుంటూ దిగ్విజయంగా పరిపాలన కొనసాగించే విధంగా అల్లా దయ వుండాలని నమాజ్ చేశారు. ఈ కార్యక్రమంలో కరణం భీమిరెడ్డి, ఎంపిటిసి ఓబులేసు, హంపయ్య, ప్రసాద్, ఎర్రన్న, చిన్నతిమ్మన్న, ఈరన్న, అశోక్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, శశిరెడ్డి, ఉమాశంకర్, భీమన్న, మల్లురెడ్డి, మాధవరెడ్డి, కురువ భీమలింగ, రామాంజినేయులు, లాలెప్ప, మనోహర్, ముస్లిం మత పెద్దలు హజరత్, గౌస్, సొసైటీ మాబు, పీరా, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా యువనేత ప్రణయ్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలు

ప్రణయ్‌రెడ్డిని సన్మానించిన దృశ్యం

విడపనకల్లు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి కుమారుడు, వైసిపి యువజన విభాగం జోనల్ చైర్మన్ వై.ప్రణయ్‌రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు శనివారం అభిమానుల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉరవకొండ ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్‌రెడ్డి, వైసిపి నాయకులు, ప్రజాప్రతినిధులు, అభిమానుల సమక్షంలో భారీ కేక్ కట్ చేసి ప్రణయ్‌రెడ్డికి తినిపించి జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల ఎంపిపి కరణం పుష్పావతి, కరణం భీంరెడ్డి, జెడ్‌పిటిసి హనుమంతు, మండల కన్వీనర్ బసన్న, జెసిఎస్ కన్వీనర్ భరత్‌రెడ్డి, సర్పంచు బ్యూలారాణీ రాజశేఖర్, రాముడు, కావలి వెంకటేష్, శంకర్‌గౌడ్, అంజి సురేష్, అశోక్, మర్రిస్వామి, అశోక్, సురేష్, యాదవ్, అశోక్‌రెడ్డి, ఉమాశంకర్, హంపయ్య, రాము, గిరిబాబు, సిద్ధార్థ, సుంకన్న, తదితరులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు.

పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న నిజమైన ముఖ్యమంత్రి వైఎస్ జగన్

కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న దృశ్యం

విడపనకల్లు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : మండలంలోని గడేకల్లు గ్రామంలోని కోటవీధిలో ఉరవకొండ ఇన్‌చార్జ్, మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్‌రెడ్డి మరియు ఎంపిపి కరణం పుష్పావతి, భీంరెడ్డిల ఆదేశాలతో జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరుగుతూ బుక్‌లెట్‌లో వున్న ప్రశ్నలను అడుగుతూ వారి వద్ద సమాధానం వింటూ జగనన్న అందిస్తున్న సంక్షేమ ఫలాల గురించి ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకోవడం జరిగింది. ఇంటి సభ్యుల అనుమతితో మా నమ్మకం నువ్వే జగన్ స్టిక్కర్లు అతికించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకుడు కరణం భీంరెడ్డి, ఎంపిటిసి ఓబులేసు, సచివాలయం కన్వీనర్లు ప్రసాద్, ఉమాశంకర్, ప్రతాప్‌రెడ్డి, వైసిపి నాయకులు అశోక్‌కుమార్‌రెడ్డి, మనోహర్, లాలెప్ప, తదితరులు పాల్గొన్నారు.

అప్పులబాధతో రైతు ఆత్మహత్య

మృతి చెందిన కోవెలదిన్నె రామాంజినేయులు

గుంతకల్లు టౌన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : నియోజకవర్గం గుత్తి మండల పరిధిలోని మామడూరు గ్రామానికి చెందిన కోవెలదిన్నె రామాంజినేయులు (46) అప్పులబాధతాళలేక ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. కుటుంబసభ్యులు తెలిపిన వివరాల మేరకు అన్నదమ్ములకు చెందిన 5 ఎకరాల పొలాన్ని రామాంజినేయులు కౌలుకు తీసుకుని సాగుచేసేవాడన్నారు. పంట సక్రమంగా చేతికి అందకపోవడంతో మనస్థాపానికి గురై ఈ నెల 7వతేదీన పురుగులమందుతాగడన్నారు. దీంతో చికిత్స నిమిత్తం గుత్తి ప్రభుత్వాసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో వైద్యులు మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారన్నారు. మృత్యువుతో పోరాడుతూ ఈ నెల 11వతేదీ రామాంజినేయులు మృతి చెందినట్లు తెలిపారు. మృతునికి భార్య, కుమార్తె, కుమారుడు వున్నారు. వ్యవసాయానికి సంబంధించి దాదాపు 4 లక్షల రూపాయల వరకు అప్పులు చేసినట్లు కుటుంబసభ్యులు తెలిపారు. తమ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కుటుంబసభ్యులు కోరుతున్నారు.

ఘనంగా ఈదుల్-ఫితర్ వేడుకలు

ముస్లింలు ప్రార్థనలు చేస్తున్న దృశ్యం

గుత్తి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : మున్సిపల్ పరిధితో పాటు గ్రామీణ ప్రాంతాల్లో శనివారం పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకుని ఈదుర్-ఫితర్ వేడుకలను ముస్లింలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా గుత్తి, గుత్తిఆర్ఎస్‌లోని ఈద్గా మైదానాల్లో వేలాది మంది ముస్లింలు సామూహిక ప్రార్థనలు గావించారు. అదేవిధంగా పలు మసీదుల్లో ప్రత్యేక నమాజ్‌లు నిర్వహించారు. మహ్మద్‌ప్రవక్త బోధనానుసారం శాంతియుతంగా జీవించాలంటూ మున్సిపల్‌చైర్‌పర్సన్ వన్నూర్‌బీ, వైకాపా పట్టణ కన్వీనర్ హుసేన్‌పీరా, మండల ఇన్‌చార్జ్ శ్రీనివాసరెడ్డిలు ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఈద్ ముబారక్ అంటూ పరస్పరం ఆలింగనం చేసుకుంటూ ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

గుత్తి మండలంలో చోరీలు

కొత్తపల్లి గ్రామంలో చోరీ జరిగిన దృశ్యం

గుత్తి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : మండలంలోని టి.కొత్తపల్లి గ్రామంలో శుక్రవారం అర్ధరాత్రి పలు చోరీలు జరిగాయి. గ్రామంలోని చంద్ర అనే వ్యక్తి ఇంటిలో బీరువా బద్దలు గొట్టి 40 వేల రూపాయల నగదు, నాగరాజు ఇంటిలో 20 వేల రూపాయల నగదు, 3 జతల కమ్మలను అగంతకులు అపహరించారు. అదేవిదంగా ఓబులేసు అనే వ్యక్తికి చెందిన మోటర్‌సైకిల్‌ను చోరీ చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు ఈ సంఘటనలపై కేసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

పిహెచ్‌సి వైద్యాధికారిపై ఫిర్యాదు



జిల్లా అధికారికి ఫిర్యాదు చేస్తున్న దృశ్యం

గుత్తి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : మండలంలోని బేతాపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సందీప్ సిబ్బందిని వేధింపులకు గురిచేస్తున్నారని శనివారం జిల్లా వైద్యాధికారి వీరబ్బాయికు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఏపి ఎన్‌జిఒ సంఘం నేతలు ఆయనను కలిసి సంబంధిత వైద్యాధికారి సిబ్బందిని మానసికంగా వేధింపులకు గురిచేస్తున్నారని తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జిఎం సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మాధవ, జిల్లా కార్యదర్శి చంద్రమోహన్, సహ అధ్యక్షులు వెంకటేష్‌బాబు, ఉపాధ్యక్షులు రవికుమార్, జమీలాబేగం, బషీర్‌అహమ్మద్, మనోహర్‌రెడ్డి, గుత్తి, రాయదుర్గం తాలూకాల అధ్యక్షులు శ్రీనివాసులు, లక్ష్మినారాయణ, పాల్గొన్నారు.

వైభవంగా ప్రారంభమైన విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు

అమరాపురం,ఏప్రిల్ 22 ప్రభాతవార్త: మండల పరిదిలో కాచికుంట గ్రామములో శ్రీ తిప్పేరుద్ర స్వామి విగ్రహ ప్రతిష్టాపన వేడుకలు ఘనంగా ప్రారంభమైనాయి.ఇందులో భాగంగా గంగా పూజ,కళశాల ఉరేగింపు మరియు జలది వాసము తదితర కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో గ్రామ ప్రజలు నిర్వహించారు.

జన సందోహం మధ్య యువనేత వై.ప్రణయ్‌రెడ్డి జన్మదిన వేడుకలు

-తండ్రి వై.విశ్వేశ్వరరెడ్డి, వైసీపీ నాయకులు, అభిమానుల మధ్య కేక్ కటింగ్

జన్మదిన కేక్ కట్ చేస్తున్న వైసీపీ యువజన విభాగం జోనల్ అధ్యక్షులు వై.ప్రణయ్‌రెడ్డి

ఉరవకొండ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : వైసీపీ యువజన విభాగం జోనల్ అధ్యక్షులు వై. ప్రణయ్‌రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం జన సందోహం మధ్య పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో అట్టహాసంగా జరిగాయి. భారీ కాన్వాయ్‌తో యువనేత ఉరవకొండకు చేరుకోగా స్థానిక బైపాస్ నుండి పార్టీ శ్రేణులు, అభిమానులు ద్విచక్రవాహన ర్యాలీ ద్వారా ఘన స్వాగతం పలికారు. క్రీడా మైదానంలో జరిగిన జన్మదినోత్సవ కార్యక్రమానికి యువనేత తండ్రి మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వరరెడ్డి, పెద్దఎత్తున వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరాగా వారి సమక్షంలో యువనేత వై.ప్రణయ్‌రెడ్డి తండ్రికి పాదాభివందనంచేసి ఆశీర్వచనాలు పొందిన అనంతరం భారీ కేక్‌ను కట్ చేయగా తండ్రి యువనేతకు కేక్ తినిపించారు. ఈక్రమంలో యువనేతకు శాలువాలుకప్పి గజ మాలలతో సన్మానించి జ్ఞాపికలు అందించడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పోటీ పడ్డారు. ఈ సందర్భంగా యువనేత వై.ప్రణయ్‌రెడ్డి మాట్లాడుతూ మీ అభిమానాన్ని ఎన్నటికీ మరువలేనని నిరంతరం మీసేవలోనే ఉంటానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐదు మండలాల ప్రజాప్రతినిధులు, అభిమానులు, వైసీపీ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

అక్రమ మద్యం అమ్మకం దారుడు అరెస్ట్

కొత్తచెరువు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : మండల కేంద్రమైన కొత్తచెరువులోని ధర్మవరం రహదారిలో తహశీల్దార్ కార్యాలయం సమీపంలో అక్రమంగా మద్యం అమ్ముతుండగా అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ లింగన్న తెలిపారు. వివరాల ప్రకారం శనివారం ఉదయం 11 గంటలకు మైలసముద్రం గ్రామానికి చెందిన కాసే నాగార్జున అనే వ్యక్తి ఎటువంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా ఆంధ్ర మద్యం వివిధ కంపెనీలకు చెందిన 8 క్వార్టర్ బాటిల్స్‌ను అతని వద్ద ఉంచుకొని ఉండడంతో అరెస్ట్ చేయడం జరిగిందన్నారు. అతని వద్ద నుండి మద్యం బాటిళ్ళను స్వాదీనం చేసుకొని కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపడం జరిగిందన్నారు.

రోడ్డు ప్రమాదంలో వైసిపి నాయకుడికి తీవ్రగాయాలు

రోడ్డు ప్రమాదంలో గాయ పడ్డ గిరి

కొత్తచెరువు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : మండల కేంద్రమైన కొత్తచెరువుకు చెందిన వైఎస్ఆర్‌సిపి నాయకుడు, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల పేరేంట్స్ కమిటీ చైర్మన్ పేయింటర్ గిరి శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. వివరాల ప్రకారం గిరి తన సొంత పనుల నిమిత్తం ద్విచక్రవాహనంలో ధర్మవరంకు వెళ్ళి వస్తుంగా, బసంపల్లి సమీపంలో ఎదురుగా వస్తున్న కారు బలంగా ఢీ కొనడంతో కాలు, చెయ్యికి తీవ్ర గాయాల య్యాయి. స్థానికులు వెంటనే తమ సమీప బంధువులకు, వైఎస్ఆర్‌సిపి నాయకులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన వారు అక్కడికి వెళ్ళి ఆంబులెన్స్ నందు అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.

భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు

ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లిం సోదరులు

వుట్టవర్తిటౌన్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త : ముస్లిం మైనారిటీ సోదరుల పవిత్ర రంజాన్ వేడుకలను అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. శనివారం పట్టణంలో నెల రోజులు రంజాన్ పర్వదినంను విరమించారు. ఉదయం జామియా మసీదులో ప్రత్యేక ప్రార్థనలు జరుపుకొని ఈద్గాకు బయలుదేరి సమయానికి వర్షం కురియడంతో ఈద్గాకు వెళ్ళలేకపోయారు. మసీదుల్లోనే ప్రార్థనలు చేశారు. ప్రార్థనలఅనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకొని ఈద్ మూబారక్ శుభాకాంక్షలు తలియజేసుకున్నారు రంజాన్ మాసంలో నెల రోజుల పాటు ఉపవాసాలతో గడిపిన ముస్లిం సోదరులు ముగింపు సందర్భంగా పేదలకు తమ శక్తి కొలది దాన ధర్మాలు చేశారు. క్రమశిక్షణ, ధాతృత్వం, ధార్మిక చింతనాల కలయికే రంజాన్ మాసం యొక్క విశిష్టతగా భావిస్తారు.

భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు

ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింలు

విడపనకల్లు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : రంజాన్ పర్వదిన వేడుకలను శనివారం మండలంలోని వివిధ గ్రామాల్లో ముస్లింసోదరులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఈద్గా మైదానంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత పెద్దలు ఖురాన్ ప్రవచనాలు వినిపించారు. రంజాన్ నెల అంటేనే పవిత్రమైన ప్రేమకు మానవత విలువలకు గుర్తింపు పొందిన మాసంగా భావించి ముస్లింలు భక్తిశ్రద్ధలతో కఠినమైన ఉపవాస దీక్ష చేసి శాంతియుతమైన సుఖజీవితం ఇవ్వమని అల్లాను వేడుకున్నారు. ఉదయం నుండి ఈద్గా మైదానాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. ప్రార్థనల అనంతరం ఒకరికొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున ముస్లింసోదరులు పాల్గొన్నారు.

నివాళులు అర్పించి ఆర్థిక సహాయం అందించి

మృతుడి కుటుంబ సభ్యుకు ఆర్థిక సహాయం అందిస్తున్న వాల్మీకి సంఘం సభ్యులు

డి.హిరేహాళ్ ఏప్రిల్ 22 ప్రభాతవార్త

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప సూచనల మేరకు ఆ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న కోశాధికారి నాయకుల బండి చంద్రశేఖర్ సభ్యులతో కలసి మృతుడి బౌతికాయంకు నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందించారు. రాయదుర్గం పట్టణ సమీపంలో గత వారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గాపడిన రామాంజనేయులు(30) కర్నూలు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. కుటుంబ సభ్యులు మృతుడి బౌతిక కాయంను స్వగ్రామం గుమ్మగట్ట మండలం బూతయ్యదొడ్డి గ్రామానికి తరలించారు, సమాచారం అందుకున్న వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు తన పరివారంను అక్కడికి పురమాయించగా వారు బౌతికకాయంకు పూలమాలలువేసి నివాళులు అర్పించి అధ్యక్షుల ఆదేశం మేరకు దహన సంస్కారాలకు రూ.7000లు ఆర్థిక సహాయం కుటుంబ సభ్యులకు అందించారు.ఈ కార్యక్రమంలో ఆ సేవా సమితి న్యాయ సలహాదారులు న్యాయవాది రవిచంద్ర, ప్రధాన సలహాదారులు తలారి రాజప్ప, మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, సభ్యులు తిప్పేస్వామి, మేస్త్రీ నాయకుల మారెన్న తదితరులు పాల్గొన్నారు.

గోరంట్లలో ఘనంగా రంజాన్ వేడుకలు

- మతసామరస్యానికి ప్రతీక రంజాన్



ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లింసోదరులు

గోరంట్ల, ఏప్రిల్ 22 ప్రభాతవార్త : ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో రంజాన్ పర్వదిన వేడుకలను గోరంట్ల మండలంలో శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. పట్టణంలోని కదిరి వయా హిందూపురం భారతీయ స్టేట్‌బ్యాంకు వెనుక వున్న ఈద్గా మైదానంలో రంజాన్ పండుగను పురస్కరించుకుని ముస్లింసోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మతగురువులు రంజాన్ యొక్క విశిష్టతను వివరిస్తూ ముస్లిం సోదరులకు ఎంతో ముఖ్యమైన పవిత్రమైన పండుగ రంజాన్ అని, మత సామరస్యానికి ప్రతీకగా హిందూ ముస్లింలు పరస్పరం ఒకరికొకరు తోడుగా కలిసిమెలిసి స్నేహభావంతో సేవా దృక్పథంతో సహనానికి ప్రతీకగా ఈ పండుగను జరుపుకుంటారన్నారు. రంజాన్ ఉపవాసదీక్ష ఎంతో కఠోర ఉపవాసదీక్షని నెల రోజుల పాటు నియమ నిబంధనలతో ఉపవాస దీక్షలు వుండి ప్రత్యేక ప్రార్థనలతో ఉపవాసదీక్ష ముగిస్తారని భక్తి భావాలు దాన ధర్మాలకు ప్రతీకగా రంజాన్ పండుగకు ఎంతో చారిత్రాత్

03ATP22_03ATP22.qxd 22-04-2023 PM 10:45 Page 1

యధేచ్ఛగా ప్రభుత్వ భూమి ఆక్రమణ

- 10 సంవత్సరాలుగా ప్రభుత్వ భూమిలో పాగా వేచి ఇటుకల బట్టీ ఏర్పాటు,
- చూసిచూడనట్లు వ్యవహరిస్తున్న రెవిన్యూ అధికారులు,
- అక్రమణ భూమిని స్వాధినం చేసుకుని ఇల్లులేని పేదలకు ఇంటీ పట్టాలు ఇవ్వాలి,ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ సావిత్రి శ్రీనివాసులు.

అక్రమించిన భూమిలో ఇటుకలు వేస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్,ఏప్రిల్22ప్రభావార్త:

అనంత రూరల్ మండలంలోని ప్రభుత్వ భూములు అక్రమణ యధేచ్ఛగా సాగుతున్నా రెవిన్యూ అధికారులు ఏమాత్రం పట్టీంచుకోవడం లేదు.ఎప్పుడైనా ఎవరైనా ఫిర్యాధులు చేస్తే అప్పుడు చుట్టపు చూపుగా అక్కడికి వెళ్ళి పరిశీలించి రావడం తప్ప అక్రమణకు గురైనా భూములు మాత్రం స్వాధినం చేసుకున్న పాపనపోలేదు. భూ అక్రమణదారులు

అక్రమించిన భూమిలో జెసిబితో శుభ్రం చేయిస్తున్న సర్పంచ్ సావిత్రి శ్రీనివాసులు

ఎకరాలకు ఎకరాలు ప్రభుత్వ భూములు అక్రమించిన వారిన వాటీ జోలికి రెవిన్యూ అధికారులు వెళ్లడం లేదు కానీ పేదలు నివాసం కోసం చిన్న గుడిసె వేసుకుంటే మాత్రం ఆగమేఘాల మీద అక్కడికి పోయి వేసుకున్న గుడిసెలను తొలగిస్తారు. కొన్ని ప్రాంతాల్లో రెవిన్యూ అధికారులు పెద్దలకు కొమ్ము కాస్తు కోట్లు విలువైన భూమిని అప్పనంగా వదిలేస్తున్నారు. కొన్ని

అక్రమించిన ప్రభుత్వ భూమిలో నిర్మించిన షెడ్లు

చోట్ల అక్రమదారులతో రెవిన్యూ అధికారులు చేతులు కలపడం జరుగుతుంది మరికొందరు ముడుపులు తీసుకుని మిన్నకుండిపోతున్నారు. అనంత రూరల్ మండలం ఉప్పరపల్లి గ్రామం సర్వే నెంబరు 215లోని 4 ఎకరాల ప్రభుత్వ భూమిని ఫక్కిర్‌రెడ్డి అనే భూ అక్రమదారుడు గత 10 సంవత్సరాలుగా అక్రమించుకుని అక్కడ యధేచ్ఛగా షెడ్లు నిర్మించుకుని ఇటుకల బట్టీల ప్యాక్టరీని ఏర్పాటు చేసుకుని కోట్లు గడిస్తున్న గత పాలకులు గాని,నేటీ పాలకులుగాని,రెవిన్యూ అధికారులు గాని నిమ్మకునీరేత్తిన్నట్లు వ్యవహరిస్తుండంతో ఆయన అడిందే ఆట పాడిందే పాట అన్నంటు ఉంది వ్యహరం. ఉప్పరపల్లి గ్రామ గత సర్పంచ్,రెవిన్యూ అధికారులు ఫక్కిర్‌రెడ్డి నుంచి ముడుపులు తీసుకుని ప్రభుత్వ భూమి అక్రమించిన చూచి చూడనట్లు వ్యవహరించడంతో ఫక్కిర్‌రెడ్డి ఇటుకల బట్టీ చూటు పక్కల ఉన్న ప్రభుత్వ భూమిని యధేచ్ఛగా అక్రమించుకుంటున్న విషయం ఉప్పరపల్లి గ్రామ సర్పంచ్ సావిత్రి శ్రీనివాసులకు తెలియడంతో ప్రభుత్వ భూ అక్రమణను అడ్డుకుని రెవిన్యూ అదికారులకు తెలిపి ఫక్కిర్‌రెడ్డి అక్రమించిన ప్రభుత్వ భూమిని వెంటనే స్వాధినం చేసుకుని గ్రామంలో ఇల్లులేని పేద ప్రజలకు ఇంటీ పట్టాలు ఇవ్వాలని రెవిన్యూ అధికారులను కోరారు.

ప్రజలను అడగండి
అభివృద్ధి ఏమిటో చూపిస్తారు

- సెల్ఫీ ఛాలెంజ్‌లో వైసిపి అధ్యక్షుడు పైలా నరసింహయ్య

అర్బన్ ప్రైమరీ హెల్త్ కేంద్రాన్ని చూపిస్తున్న పైలా నరసింహయ్య

అనంతపురం సిటి, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

టిడిపి నేతలు ప్రజల వద్దకు వెళ్లి అడిగితే అభివృద్ధికి చిరునామాగా వైసిపి పాలనలో జరిగిన అభివృద్ధిని సెల్ఫీ చాలెంజ్‌తో అభివృద్ధి ఎమిటో చూపిస్తారని వైసిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య సూచించారు. నగరంలోని వైఎస్సార్ అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ వైసిపి పాలనలో నిర్మించారంటూ వాటి సెల్ఫీ చాలెంజ్‌లో వైసిపి జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య శనివారం చూపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగేళ్ల పాలనలో రాష్ట్రంలోని ప్రతి నగరంలో, ప్రతి గ్రామంలో నిర్మించిన ఎన్నో భవనాలు చేపట్టిన అభివృద్ధి కార్యాక్రమాలు అభివృద్ధికి చిరునామాగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. విద్యా వ్యవస్థలో నాడు-నేడు కార్యక్రమం ద్వారా చేపట్టిన పాఠశాలల అభివృద్ధి ప్రభుత్వ ఆసుపత్రుల్లో పక్కా భవనాల నిర్మాణం సూపర్ స్పెషాలిటీల ఏర్పాటు చూస్తే టిడిపి నేతలకు అభివృద్ధి ఎమిటో తెలుస్తుందన్నారు. అదే విధంగా ప్రతి పంచాయితీలోనూ సచివాలయాల భవనాల నిర్మాణం ఆర్బీకేల ఏర్పాటు వైద్య కేంద్రాలకు శాశ్వత భవనాలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏర్పాటు చేశారని గ్రామాల్లోకి వెళ్లి అడిగితే ప్రజలు చెబుతారనా ర్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు చేస్తున్న మేలుతో నేడు రాష్ట్ర ప్రజలు అంతా వైసిపి వెంటే ఉన్నారని ఎప్పుడు ఎన్నికలు జరిగినా రాష్ట్రంలో 24 నుండి 25 వరకూ వస్తాయని జాతీయ సర్వేలే చెబుతున్నాయన్నారు. తమకు భవిష్యత్తు లేదన్న భయంతో చంద్రబాబు, లోకేష్ రోజుకోకుట్ర చేస్తున్నారని వారు ఎన్నికుట్రలు చేసినా 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో వైసిపి విజయం సాదిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

కేజీబీవీలను నిత్యం పర్యవేక్షణ చేయాలి

- ఎస్‌వోలకు డీఈవో యం.సాయిరామ్ ఆదేశం

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి, ఇన్‌ఛార్జ్ ఏపిసి యం.సాయిరామ్ శనివారం కేజీబీవీ ఎస్‌వోలతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఈవో మాట్లాడుతూ...వచ్చే వారంలో రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ జిల్లాకు వస్తున్నారని, అందువలన ఎస్‌వోలు కేజీబీవీలను నిత్యం పర్యవేక్షించాలని ఆదేశించారు. విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నారు, టీచర్లు ఏ విధంగా పాఠాలు చెబుతున్నారు, మెనూ అమలు చేస్తున్నారా, వంట గది శుభ్రంగా ఉందా లేదా, మరుగుదొడ్లు శుభ్రంగా ఉన్నాయా లేదా అని పర్యవేక్షణ చేయాలన్నారు. విద్యార్థులకు యూనిఫాం, పుస్తకాలు, తదితర వస్తువులు ఇచ్చారా? లేదా, బైజ్యూస్ ట్యాబులను వినియోగిస్తున్నారా? లేదా? అని కూడా చూడాలన్నారు. కేజీబీవీలో ఏదైనా జరిగితే ఎస్‌వోదే బాధ్యతన్నారు. విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే కాంట్రాక్టు రద్దు చేయడంతో పాటు క్రిమినల్ కేసు కూడా నమోదు చేస్తామని హెచ్చరించారు. జిసిడివో శాంతబాయ్‌కి ఎస్‌వోలు అందరూ సహకరించాలన్నారు.

స్పాట్‌లోకి ఎవరు రాకూడదు : డీఈవో

అనంతపురంలోని కెఎస్ఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో టెన్త్ స్పాట్ వాల్యూషన్ ప్రక్రియ కొనసాగుతుందని, ఈ స్పాట్‌లోకి వాల్యూషన్ డ్యూటీకి వచ్చిన టీచర్లు, హెచ్ఎంలు, ఎంఈవోలు మినహా మిగిలిన వారు అనవసరంగా రాకూడదని డీఈవో యం.సాయిరామ్, ఏసి గోవిందునాయక్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు

రంజాన్ పవిత్రతను చాటిన ముస్లిం సోదరులు

ఈద్గాలో మైదానంలో ప్రార్థన చేస్తున్న ముస్లిం సోదరులు

పామిడి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

రంజాన్ పవిత్ర ఉపవాసాల మాసం ముగింపు రోజైన శనివారం పట్టణంలోని ఈద్గా మైదానంలో ఈద్‌ఉల్‌ఫితర్ పండుగను పురష్కరించుకుని ప్రత్యేక ప్రార్థనలతో వేలాదిమంది ముస్లిం సోదరులు పండుగ పవిత్రతను చాటిచెప్పారు. ఈద్ చంద్రదు అనేక ప్రాంతాల్లో దర్శనమివ్వటంతో అత్యంత పవిత్రమైన రంజాన్ పర్వదినాన్ని ముస్లిం సోదరులు ఘనంగా నిర్వహించారు. పలువురు ప్రముఖులు, రాజకీయ నాయకులు ముస్లిం సోదరులను కలిసి రంజాన్ శుభాకాంక్షలను తెలియజేశారు. కుల, మత, ద్వేషాలకు వెళ్ళకుండా ఎల్లప్పుడూ సోదరభావంతో కలిసి మెలసి జీవించాలని ఆకాంక్షించారు. హిందూ-ముస్లిం బాయ్ బాయ్ అంటూ ఎప్పటికీ ప్రతిఒక్కరూ సుఖసంతోషాలతో జీవితాన్ని ముందుకు సాగించాలని ఒకరికొకరు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకోవటంతో ఈద్గా మైదానం కిటకిటలాడింది.

ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు

సిండికేట్‌నగర్‌లోని ఈద్‌దర్గాలో ప్రార్థనాలు చేస్తున్న ముస్లిం సోదరులు

అనంతపురం రూరల్,ఏప్రిల్22ప్రభాతవార్త:

అనంత రూరల్ మండల వ్యాప్తంగా రంజాన్ పండుగను ఈద్ దర్గాలో ప్రార్థనాలు చేపట్టి భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు.రాచానపల్లి పంచాయితీలోని సిండికేట్‌నగర్‌లో.అక్కంపల్లిలో,కొడిమి,కురుకుంట,కామారుపల్లి,చిన్నంపల్లి,కక్కలపల్లి,ఆకుతోటపల్లి,కందుకూరు,సోమలదొడ్డి,తాటిచెర్ల,ఉప్పరపల్లి,ఇటుకల పల్లిలోని ఈద్ దర్గాలో ప్రార్థనాలు నిర్వహించి పవిత్ర రంజాన్ పండుగను ముస్లీం సోదరులు ఘనంగా నిర్వహించుకున్నారు.ఈద్ దర్గా ప్రార్థనాల్లో పలు రాజకీయ పార్టీల నాయకులు పాల్గొని భక్తి శ్రద్దలతో ప్రార్థనాలు చేసి అనంతరం ముస్లీం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రంజాన్ పండుగ మతరస్యానికి, సుహృద్భావానికి,సర్వమానవ సమత్వానికి,కరుణకు, దాతృత్వానికి ప్రతీక అన్నారు.అల్లామ్ దీవెనలతో రాష్ట్రంలోని ప్రజలకు సకలశుభాలు కలగాలన్నారు. క్రమశిక్షణతో ఉండడం ఐక్యమత్యంతో మెలగడం,పేదలకు తోడ్పడటం ఈ పండుగచ్చే సందేహం అన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

: ఎంపిపి సునీత

సంక్షేమ పథకాలు గురించి అడిగి తెలుసుకుంటున్న ఎంపిపి సునీత

బుక్కరాయసముద్రం ఏప్రిల్ 22 ప్రభాతవార్త

అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తూన్నామని ఎంపిపి సునీత అన్నారు. శనివారం బుక్కరాయసముద్రం మండలపరిదిలోని కొర్రపాడు గ్రామంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రంలో భాగంగా గ్రామంలో ప్రతి ఇంటిని తిరుగుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు సక్రమంగ అర్హులైన వారికి అందుతున్నాయని అడిగి తెలుసుకుంటూ ఇంకా ఏమైన సమస్యలు ఉంటే తెలియజేయండి అని ప్రజలను అడుగుతూ గ్రామంలో పర్యటించారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు జేసిఎస్ మండల కన్వీనర్ పసులూరు బయపరెడ్డి,సచివాలయం కన్వీనర్ అక్కులప్ప,వైసిపి నాయకులు బుల్లే నారాయణస్వామి,జంతులూరు రామ్మోహన్‌రెడ్డి,వాలంటీర్లు,వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన విద్యార్థులకు చదువే ఆస్తి

- వడిత్యా శంకర్‌నాయక్

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్టి కమిషనర్

తనకల్లు, ఏప్రెల్ 22, ప్రభాతవార్త

మండలంలోని గిరుజన బాలికల గురుకుల స్కూల్ ఆఫ్ ఎక్సలేన్సి నందు ఎస్టి కమీషన్ సభ్యులు వడిత్యా శంకర్‌నాయక్ సిజి ప్రాజెక్ట్ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థినీల పట్ల అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని, విద్యార్థులను దగ్గరకు తీసుకొని వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినుల పట్ల అసభ్య పదజాలంతో దూషిస్తూ విద్యార్థునులను తరచు వేధిస్తున్న స్వీపర్ రమణమ్మను విధుల నుండి తొలగించాలని ఎస్టి కమీషన్ సభ్యులు శంకర్‌నాయక్ డిటిడబ్ల్యుఒకు సిఫారసు చేయగా వెంటనే డిటిడబ్ల్యుఒ రమణమ్మను విధుల నుంచి తొలగించారు. అదేవిధంగా స్వీపర్ రమణమ్మపై విద్యార్థినీలు ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా తీసుకొని ఎస్సై కేసు నమోదు చేయడం జరిగింది.

-పిల్లలకు పౌష్టికాహారం అందిస్తున్న తీరును పరిశీలన..

గిరిజన విద్యార్థుల పట్ల ఏ అధికారి అయినా నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని, ప్రభుత్వ ఫలాలు గిరిజనులకు అందేలా చేయడమే ఈ కమీషన్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. ఎక్కడైనా సమస్యలు తలెత్తినా పరిష్కరించడానికి ఎస్టి కమీషన్ కృషి చేస్తుందని వడిత్యా శంకర్‌నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన ప్రజా సమాఖ్య జాతీయ ఉపాధ్యక్షులు జి. మల్లికార్జున నాయక్, అదేవిధంగా బంజారా సంఘం కృష్ణానాయక్, గిరిజన ప్రజా సమాఖ్య రాయలసీమ జిల్లాల అధ్యక్షులు ఎం ప్రసాద్‌నాయక్, డిటిడబ్ల్యు , కదిరి ఆర్‌డిఒ, తనకల్లు మండల తహసిల్దార్ మధునాయక్, స్కూల్ ఆఫ్ ఎక్సిలెన్సీ ప్రిన్సిపల్ మరియు విద్యార్థినీలు పాల్గొన్నారు.

ఫైనల్‌కు చేరుకున్న, యల్లనూరు జట్టు, పోలీసు జట్టు

యల్లనూరు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని యువకులు గండికోట వినోద్‌కుమార్ జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌ల్లో యల్లనూరు జట్టు, పోలీసు జట్టు ఫైనల్‌కు చేరుకున్నారు. టోర్నీలో భాగంగా ఉదయం దుగ్గపల్లి జట్టు, యల్లనూరు జట్టు తలపడ్డాయి. ముందుగా బ్యాటింగ్ చేసిన యల్లనూరు జట్టు 10 ఓవర్లలో 94 పరుగులు చేసింది. తదుపరి బ్యాటింగ్‌కు దిగిన దుగ్గపల్లి జట్టు 10 ఓవర్లలో కేవలం 70 పరుగులకు ఆలౌట్ అయింది. దీంతో యల్లనూరు జట్టు ఫైనల్‌కు చేరుకుంది. అదేవిధంగా సాయంత్రం పోలీసు జట్టు, కొండాపురం జట్టు తలపడ్డాయి. ముందుగా బ్యాటింగ్ చేసిన కొండాపురం జట్టు నిర్ణిత 10 ఓవర్లలో 54 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన పోలీసు జట్టు 5.2 ఓవర్లలో 56 పరుగులు చేసి విజయం సాధించింది. దీంతో పోలీసు జట్టు ఫైనల్‌కు చేరుకుంది. ఆదివారం జరిగే ఫైనల్ మ్యాచ్‌లో పోలీసు జట్టు, యల్లనూరు జట్టు తలపడనున్నాయి.

CHANGE OF NAME

I, NADIMIMASEEDU RAHIMUNNISA (OLD NAME) W/O NADIMIMASIDU ABUBAKAR RESIDENT OF 19-79-6 BADESAB STREET DHARMAVARAM 515671, SATYA SAI DISTRICT ANDHRA PRADESH CHANGING MY NAME FROM **NADIMIMASEEDU RAHIMUNNISA (OLD NAME)** TO **NADIMIMASIDU RAHIMUNNEESA (NEW NAME).** HENCEFORTH, I AM BEING CALLED AS **NADIMIMASIDU RAHIMUNNEESA** FOR ALL PURPOSES.

(TH_ATP)

CHANGE OF NAME

I, NADIMASIDU RAHEEMUNNISA (OLD NAME) W/O NADIMIMASIDU ABUBAKAR RESIDENT OF 19-79-6 BADESAB STREET DHARMAVARAM 515671, SATYA SAI DISTRICT ANDHRA PRADESH CHANGING MY NAME FROM NADIMASIDU **RAHEEMUNNISA (OLD NAME)** TO **NADIMIMASIDU RAHIMUNNEESA (NEW NAME).** HENCEFORTH, I AM BEING CALLED AS **NADIMIMASIDU RAHIMUNNEESA** FOR ALL PURPOSES.

(TH_ATP)

CHANGE OF NAME

I, NADIMIMASIDU ABUBAKAER (OLD NAME) S/O NADIMMASIDU KHAJAMOHIYADDIN RESIDENT OF 19-79-6 BADESAB STREET DHARMAVARAM 515671, SATYA SAI DISTRICT ANDHRA PRADESH CHANGING MY NAME FROM **NADIMMASIDU ABUBAKAER (OLD NAME)** TO **NADIMIMASIDU ABUBAKAR (NEW NAME).** HENCEFORTH, I AM BEING CALLED AS **NADIMIMASIDU ABUBAKAR** FOR ALL PURPOSES.

(TH_ATP)

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికీ తెలియజేయడం ఏమనగా S.THAJUDDIN, S/o MAHABOOB PEERA, H.No.15-1671, TADIPATRI, ATP వందు నివసిస్తున్నాము. తాడిపత్రి శ్రీరామ్ సిటీ యూనియన్ లిమిటెడ్ తాడిపత్రి బ్రాంచ్ వారు వీరి ప్రాపర్టీని తనఖా పెట్టుకొని రుణం ఇస్తున్నారు. సదరు షెడ్యూలు స్థిరాస్తిపై ఎవరికైనా ఎటువంటి క్లైమ్‌లు, ఆక్షేపణలు ఉన్న ఎదల నేటి నుండి ఏడు రోజుల లోపు క్రింది చిరునామాకు సంప్రదించగలరు.

SCHEDULE OF IMMOVABLE PROPERTY

This Property holder Name : **S.THAJUDDIN**

SY NO: 1032 Total: 9.141 Cents

The property is situates in TADIPATRI with the following particulars.

DOC NO: 11202/2022

East: B.MAHABOOB BASHA same Sy.No. Plot No: 19, South: 60 Feet Road West : S.IMAM BASHA same Sy. No. Plot No: 17, North: Thadipatri Auto Nager Ausositation Plots

RAMESWARA REDDY (Advocate), ANANTHAPUR

ఘనంగా రంజాన్ పండుగ వేడుకలు

- నియమ నిష్టలకు దాన ధర్మాలకు ప్రతీక రంజాన్

బుక్కరాయసముద్రం ఏప్రిల్ 22 ప్రభాతవార్త

ముస్లింలకు పరమ పవిత్ర రంజాన్ మాసపు ఉపవాసదీక్షల అనంతరం జరుపుకొనే ఈదుల్ ఫితర్ (రంజాన్ పండుగ)ను శనివారం మండల పరిదిలోని బుక్కరాయసముద్రం ,గాందీనగర్,చెన్నంపల్లి, పొడరాళ్ళ, వెంకటాపురం, తదితర గ్రామాల్లోన్ని ముస్లీమ్ సోదరులు ఈద్గా మైదానం,మస్జిద్ ఏ ఫాతిమా వద్ద పెద్దఎత్తున ఈద్ నమాజ్ సామూహికంగా నిర్వహించారు.

ప్రార్థనాలు చేస్తున్న ముస్లీం సోదరులు

అక్రమ సంబంధం డబ్బు వ్యవహారమే రమావత్ శంకర్‌నాయక్ హత్యకు కారణం

- రైల్వేలైన్‌పై గుర్తుతెలియని వ్యక్తి మృతి కేసును చేధించిన పామిడి పోలీసులు - విలేఖరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించిన సిఐ కిరణ్‌కుమార్‌రెడ్డి

విలేఖరుల సమావేశంలో వివరాలను వెల్లడిస్తున్న సిఐ కిరణ్‌కుమార్‌రెడ్డి

పామిడి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

అక్రమ సంబంధం డబ్బు వ్యవహారమే రమావత్ శంకర్‌నాయక్ హత్యకు ప్రధాన కారణమని సిఐ కిరణ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. పామిడి ఎద్దులపల్లి రైల్వేగేట్ సమీపంలో గత 10 రోజుల క్రితం రైల్వేట్రాక్‌పై గుర్తుతెలియని వ్యక్తి మృతి కేసును చేదించిన సిఐ కిరణ్‌కుమార్‌రెడ్డి శనివారం స్థానిక పోలీస్‌స్టేషన్ నందు ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కేసుకు సంబందించిన వివరాలను వెల్లడించారు. హతుడు రమావత్ శంకర్‌నాయక్ (45) కర్నూల్ జిల్లా జొన్నగిరి దేశాయ్‌తండా కాలనీకి చెందిన వారని ఆయనకు భార్య ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె సంతానం అన్నారు. అతనికి ఉన్నటువంటి ఒకటిన్నర ఎకర వ్యవసాయ పొలంలో నారు వేయటానికి అదేగ్రామంలోని నర్శరీకి వెళ్తుండగా జొన్నగిరికి చెందిన మంగలి రాజీ అక్కడే పని చేస్తుండేదన్నారు. శంకర్‌నాయక్ నర్శరీకి వస్తూపోతూ మంగలి రాజీతో పరిచయం కాగా అదికాస్త అక్రమ సంబందానికి దారి తీసిందని ఈక్రమంలో మంగలి రాజీ భర్త కేశవయ్యకు తెలియకుండా వారిరువురూ కలుసుకునే వారని, కుటుంబ అవసరాల నిమిత్తం మంగలి రాజీకి శంకర్‌నాయక్ రూ.2 లక్షలు డబ్బును అప్పుగా ఇచ్చాడనా ర్నారు. 2020లో మంగలి రాజీ భర్త కేశవయ్య అనారోగ్యంతో చనిపోయిన మూడు నెలలకు ఆమె జొన్నగిరి వదిలి తన పుట్టినిళ్ళైన పామిడి మండలం రామగిరికి వచ్చి ఇక్కడే ఉందన్నారు. అప్పటినుండి శంకర్‌నాయక్ తరుచూ రామగిరికి రాకపోకలు కొనసాగిస్తూ వరిగడ్డి కావాలని గ్రామస్థులతో పరిచయం పెంచుకుని మంగలి రాజీకి అప్పుగా ఇచ్చిన డబ్బులు ఆమెతో ఉన్నటువంటి అక్రమ సంబందం గురించి వివరిస్తూ అప్పుడప్పుడూ మంగలి రాజీ ఇంటి వద్దకెళ్ళి గొడవ పడుతుండేవాడన్నారు. ఈమధ్యకాలంలో శంకర్‌నాయక్ మంగలి రాజీకి ఫోన్ చేసి అప్పుగా తీసుకున్న డబ్బులు ఇవ్వాలని అడగటం వారిద్దరి మధ్య గొడవకు దారి తీయగా ఎలాగైనా శంకర్‌నాయక్‌ను హతమార్చాలని నిర్ణయించిన మంగలి రాజీ తన తల్లి నారాయణమ్మ, సమీప బందువైన సాయినాథ్‌కు వివరించగా అందుకు వారు అంగీకరిచంటం శంకర్‌నాయక్ రామగిరికి వచ్చినప్పుడు అతన్ని హతమారుద్దామని వారందరూ పథకాన్ని రూపొందించాన్నారు. ఈనెల 9న ఆదివారం మద్యహాన్నం శంకర్‌నాయక్ రామగిరికి చేరుకుని గ్రామస్థులతో కలిసి మద్యం సేవించి నావద్ద అప్పుగా తీసుకున్న డబ్బులు ఇవ్వమని అడిగితే మంగలి రాజీ డబ్బు ఇవ్వకుండా గొడవ చేస్తుందని ఈరోజు అమె వద్దకెళ్ళి ఏదోఒకటి తేల్చుకుంటానని అని చెప్పటం ఈ విషయాన్ని తెలుసుకున్న మంగలి రాజీ తన సమీప బందువు సాయినాథ్‌ను రామగిరికి రావాలని పిలిపించుకోగా రాత్రి 9 గంటల సమయంలో శంకర్‌నాయక్ మంగలి రాజీ ఇంటికెళ్ళి డబ్బులివ్వమనటం గొడం జరగటంతో మంగలి రాజీ కళ్ళలో కారం చల్లగా అప్పటికే అక్కడున్న ఆమె తల్లి నారాయణమ్మ కదలకుండా కాళ్లు పట్టుకోగా సాయినాథ్ సూరకత్తి తీసుకుని గొంతుపై కోయటం మంగలి రాజీ కాయగూరలు కోసే కత్తితో తిరిగి గొంతు కోసి బ్రతికున్నాడా.. అన్న అనుమానంతో అతని వృషణాలను పిసికేసి దారుణంగా హత్య చేశారన్నారు. అనంతరం మంగలి రాజీ సాయినాథ్‌లు కలిసి మృతదేహాన్ని గోనేసంచిలో దిగేసి రాత్రి 11.30 గంటల సమయంలో మోటార్‌సైకిల్‌పై మద్యలో పెట్టుకుని పామిడి ఎద్దులపల్లిరోడ్డు మొదటి రైల్వేగేట్ సమీపంలోని రైల్వేట్రాక్‌పై వడేసి ఎవరికీ అనుమానం రాకుండా వారు తెచ్చిన గోనేసంచిని కాల్చివేసి అక్కడ నుండి వెళ్ళిపోవటం జరిగిందన్నారు. రైల్వే జిఆర్‌పి పోలీసులు కేసు నమోదు చేసుకుని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కేసును పామిడి పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేయగా మేము రెండు ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసుకుని విచారణ చేసి ండగా ఈనెల 21న శంకర్‌నాయక్‌ను హత్య చేసిన కేసులో నిందితులైన మంగలి రాజీ అమె తల్లి నారాయణమ్మ వారి సమీప బందువు సాయినాథ్‌లు రామగిరి రెవెన్యూ అధికారి సహకారంతో మా వద్ద లొంగిపోయారని హతుడి తల ఆచూకి విషయం మాత్రం నిందితులు తెలియజేయదని వారిని కోర్టులో హాజరు పరిస్తున్నట్లు సిఐ కిరణ్‌కుమార్‌రెడ్డి వివరించారు. ఇదిలావుండగా హతుడు వేసుకున్న డ్రస్సు, లోదుస్తుల ఆధారంగా మృతి చెందినది శంకర్‌నాయక్ అని జిఆర్‌పి పోలీసుల వద్ద అతని భార్య గుర్తించగా హతుని మృతదేహం నుండి తీసిన ప్రత్యేక పార్డులను అతని రక్తసంబందీకుల శాంపిల్స్‌ను డిఎన్ఏ పరీక్ష నిర్వహిస్తే మృతి చెందినది శంకర్‌నాయక్ అని బహిర్గతం అయినప్పటికీ అతని తల మాత్రం ఎక్కడుందో అన్నది అప్పటికీ ప్రశ్నార్థకంగా మారుతుంది. లేనిపక్షంలో అసలు మృతిచెందిన వ్యక్తి ఎవరన్నది అప్పుడు పోలీసులు తిరిగి ప్రత్యేక కోణంలో విచారణ చేయాల్సివుంది.

ఘనంగా రంజాన్ వేడుకలు

ప్రార్థనలు చేస్తున్న దృశ్యం, శుభాకాంక్షలు తెలుపుకుంటున్న చిన్నారులు

యల్లనూరు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

మండలంలో శనివారం రంజాన్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకున్నారు. నెల రోజుల నుండి ఉపవాస దీక్షలతో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు రంజాన్ పండుగతో ఉపవాసదీక్షలు ముగించారు. ముందుగా మసీదుల్లో ప్రార్థనలు చేసి మండల కేం ద్రం నుండి అందరూ కలిసి ఈద్గా వద్దకు తరలివెళ్లి సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. మత పెద్దలు రంజాన్ విశిష్టత గురించి వివరించారు. అనంతరం ముస్లిం సోదరులు ఒకరికొకరు ఆలింగనం చేసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అదేవిధంగా చిన్నారులు సైతం ఒకరికొకరు ఆలింగనం చేసుకుని శుభాంకాక్షలు తెలుపుకున్నారు. అదేవిధంగా మండలంలోని గ్రామాల్లో రంజాన్ పండుగను ముస్లింలు ఘనంగా జరుపుకున్నారు.

ఘనంగా రంజాన్ వేడుకలు

తాడిపత్రిఅర్బన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

పట్టణంలో శనివారం ముస్లిం సోదరులు రంజాన్ పండుగను ఘనంగా జరుపుకున్నారు. నెల రోజుల నుండి ఉపవాస దీక్షలతో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు రంజాన్ పండుగతో ఉపవాసదీక్షలు ముగించారు. పండుగను పురస్కరించుకుని ముస్లిం సోదరులు ఉదయమే నూతన వస్త్రాలు ధరించి మసీదులు, ఈద్గాల వద్దకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఇందులో భాగంగా సిబి రోడ్డులోని పాతమున్సిపల్ కార్యాలయం సమీపంలోని ఈద్గా, టెలిఫోన్ ఎక్సే ్చంజ్ వద్ద వున్న ఈద్గా వద్దకు పెద్దఎత్తున ముస్లిం సోదరులు చేరుకుని ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. అనంతరం ఒకరికొకరు ఆళింగనం చేసుకుని ఈద్‌ముబారక్ తెలుపుకున్నారు. ఈ సందర్భంగా మతగురువులు రంజాన్ పండుగ గురించి ముస్లింసోదరులకు వివరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా డిఎస్‌పి చైతన్య ఆధ్వర్యంలో పట్టణ సిఐ ఆనందరావు, ఎస్‌ఐ ధరణిబాబులు పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

04ATP13_04ATP13.qxd 22-04-2023 PM 10:36 Page 1

వీరజవాన్ బోయ అమర్నాథ్ సేవలు మరువలేనివి

- వీరజవాన్ బోయ అమర్నాథ్ విగ్రహాన్ని ఆవిష్కరించిన వైవీఆర్, గిరిజమ్మ

వీరజవాన్ బోయ అమర్నాథ్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం.

పామిడి, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

వీరజవాన్ బోయ అమర్నాథ్ దేశానికి అందించిన సేవలు మరువలేనివని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ కొనియాడారు. మండల పరిధిలోని వంకరాజుకాల్వ నేమళ్ళపల్లి గ్రామాల మధ్యనున్న పెన్నప్పగుడి వద్ద ఏర్పాటు చేసిన వీరజవాన్ బోయ అమర్నాథ్ విగ్రహాన్ని శనివారం గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 2018 ఏప్రిల్ 22న అరుణాచల్‌ప్రదేశ్‌లో విధులు ముగించుకుని క్యాంప్ ఆఫీసుకు తిరిగి వస్తుండగా వర్షం దాటికి వాహనం లోయలో పడిపోయి ఆయనతో పాటు మరో ఎనిమిది మంది జవానులు మృతి చెందటం భాదకరం ఆన్నారు. రైతు కష్టపడి చమటోడ్చి పంటలను పండిస్తున్నారని, జవానులు దేశ రక్షణ కోసం సరిహద్దుల్లో కావలా ఉన్నారని వీరివురి కృషి ద్వారనే మనందరం ప్రశాంతంగా జీవనం సాగిస్తున్నామని ఈక్రమంలో ఉద్భవించినిదే జై జవాన్ జై కిసాన్ నినాదం అని గుర్తు చేశారు. దేశ రక్షణ అలుపెరుగని కృషి చేస్తూ ఎంతో మంది జవానులు ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడుతున్నారని వారి త్యాగాలను మరువకుండా మనందరం సమాజాభివృద్ధికి పాటుపడుతూ దేశాభివృద్ధిలో బాగస్వాములు కావాల్సిన అవసరం ఎంతైనావుందన్నారు. అనంతరం వంకరాజుకాల్వలో జడ్పీ నిధులు రూ.9 లక్షలతో నిర్మించిన త్రాగునీటి ట్యాంకును గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, జడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ ప్రారంభించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ భోగాతి మురళీమోహన్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యురాలు లావనూరు శోభామధుసూదన్‌రెడ్డి, ఎంపిడిఓ ప్రభాకర్, ఈఓఆర్‌డి శశికళ, స్థానిక సర్పంచు తలారి లక్ష్మిదేవి, గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి, సోరకాయలపేట సర్పంచు మూలి నాగేశ్వర్‌రెడ్డి, వైసీపీ సచివాలయ కన్వీనర్ ఎన్నారై కుమార్‌రెడ్డి, నాయకులు నరశింహ, హరినాథ్‌రెడ్డి, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రతిపక్షనేతపై రాళ్లదాడి అధికార పార్టీ దౌర్జన్యానికి పరాకాష్ట

తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సవిత

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న సవిత

పెనుకొండ ఏప్రిల్22 ప్రభాతవార్త

ప్రతిపక్షనేతమాజీ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుపై రాళ్లదాడి అధికార పార్టీ దౌర్జన్యానికి పరాకాష్ట అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవిత అన్నారు. ఎర్రగొండపాళెం ఘటనపై శనివారం ఆమె విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు కాన్వాయ్‌పై వైసీపీ రౌడీమూకలు దాడి పిరికి పంద చర్యఅన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పరివేక్షించాల్సిన పోలీసులు పూర్తిగా విఫలమైయ్యారన్నారు. చంద్ర బాబును రాజకీయంగా ఎదుర్కోలేక అల్లర్లకు పాల్పడుతున్నారన్నారు. వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు రాష్ట్ర అభివృద్ధిని మరచి చంద్ర బాబునాయుడు, నారా లోకేష్ పర్యటనలను అడ్డుకోవడమే పరిపాటైంద న్నారు. చంద్రబాబు, లోకేష్ సభలకు వస్తున్న ప్రజాధరణ చూస్తుంటే తాడేపల్లి ప్యాలెస్ వణుకు తోందని ఎద్దెవా చేశారు. చంద్రబాబుపై దాడిఘటన వివేకా హత్య కేసు డైవర్టు చేయడానికే వైకాపా కుట్ర రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. ఈ ఘటనకు బాధ్యుడైన మంత్రి ఆదిమూలపు సురేష్ మంత్రిపదవి నుంచి గవర్నర్ భర్తరఫ్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు. దాడిఘటనలో భద్రతా సిబ్బందికి గాయాలు పోలీసుల వైఫల్యమే అని ఆమెమండిపడ్డారు. ఈ సమా వేశంలో మాధవనాయుడు, మాజీమండలపార్టీ కన్వీనర్ శ్రీరాములు, గుట్టూరు మాజీసర్పంచ్ సూర్యనారాయణ, సుబ్రమణ్యం, తివేంద్రనాయుడు, బాబులోరెడ్డి, వాసుదేవరెడ్డి, దాదు,ఫయాజ్, సనావుల్లా పాల్గొన్నారు.

టెన్త్ స్పాట్ వాల్యూషన్ కేంద్రాన్ని పరిశీలించిన ఎమ్మెల్సీ

స్పాట్ వాల్యూషన్‌ని పరిశీలిస్తున్న ఎమ్మెల్సీ ఎం.వి.రామ చంద్రారెడ్డి, డీఈవో యం.సాయిరామ్

అనంతపురం న్యూటౌన్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

పశ్చిమ రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ యం.వి.రామచంద్రారెడ్డి శనివారం అనంతపురంలో కెఎస్ఆర్ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో టెన్త్ స్పాట్ వాల్యూషన్ కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఎమ్మెల్సీకి డీఈవో యం.సాయిరామ్, ఏసి గోవిందునాయక్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఆ తర్వాత స్పాట్ వాల్యూషన్ ప్రక్రియను పరిశీలిస్తూ టీచర్ల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ...స్పాట్ వాల్యూషన్ ప్రక్రియ బాగా కొనసాగుతుందని, ఇందుకు అన్ని ఏర్పాటు చేసిన డీఈవోకు అభినందనలు తెలియజేశారు. తాను ఎమ్మెల్సీ ఎన్నికల్లో టీచర్లకు ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నానని, టీచర్ల సమస్యలపై త్వరలో ఒక కమిటి నియామించి పరిష్కరించడానికి ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. అధికారుల సహకారంతో ప్రభుత్వ, ప్రైవేట్ టీచర్ల సమస్యలను పరిష్కారిస్తానన్నారు. త్వరలో డిఏలు ఇస్తామన్నారు. స్పాట్ వాల్యూషన్ రెమ్యునరేషన్‌ను కూడా పెంచామన్నారు. ప్రైవేట్ పాఠశాలల గుర్తింపు రెన్యూవల్ గడువును మూడేళ్ల నుంచి 8 సంవత్సరాలకు పెంచడం జరిగిందన్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ టీచర్ల సమస్యలు పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. అనంతరం ఎస్సీ ఎస్టీ హెచ్ఎం, ఎంఈవోల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హెచ్.గురుప్రసాద్ ఎమ్మెల్సీకి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే వైఎస్ఆర్‌టిఎఫ్ నాయకులు కూడా ఎమ్మెల్సీకి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో అపుస్మా జిల్లా అధ్యక్షులు కె.పుల్లారెడ్డి, రామిరెడ్డి, సూర్యనారాయణరెడ్డి, సుబ్బారెడ్డి, మధు, పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి , వైఎస్ఆర్‌టిఎఫ్ అశోక్‌కుమార్‌రెడ్డి, గోవిందురెడ్డిలతో పాటు పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు, అపుస్మా నాయకులు పాల్గొన్నారు.

చంద్రబాబు నాయుడిపై దాడి చేయించిన మంత్రిని బర్తరఫ్ చేయాలి..!

విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతున్న పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్‌చౌదరి

ఆత్మకూరు ఏప్రిల్ 22 ప్రభాతవార్త

మండల కేంద్రమైన ఆత్మకూరులో శనివారం టీడీపీ హిందూపురం పార్లమెంట్ అధికార ప్రతినిధి శశాంక్ చౌదరి ఆధ్వర్యంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శశాంక్‌చౌదరి మాట్లాడుతూ ప్రకాశం జిల్లా యర్రగొండపాలెం గ్రామంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు పర్యటనని అడ్డుకుని,రాళ్ళుతో దాడి చేయడం వైకాపా దౌర్జన్యానికి పరాకాష్ట అని పేర్కొన్నారు. చంద్రబాబు కాన్వాయ్‌పై వైసీపీ రౌడీమూకల దాడి పిరికిపంద చర్యయని,ఆంధ్రప్రదేశ్‌లో శాంతి భద్రతలు కాపాడంలో వైసీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని తెలిపారు.ఒక్కప్పుడు ప్రభుత్వ ఉద్యోగిగా పనిచేసావు, ప్రస్తుతం మంత్రిగా ఉండి జడ్ ప్లస్ సెక్యూరిటి కల్గివున్న మాజీ ముఖ్యమంత్రిపై దాడి చేయడం దారుణమని మండిపడ్డారు.దళితులకు ఎన్నో పథకాలు అమలుపరిచి, వాటిని ఆచరణలోకి తీసుకొచ్చి దళితుల అభివృద్ధికి పాటుబడిన చంద్రబాబు నాయుడుపై దాడి చేయించడ మంటే ప్రజాస్వామ్యాన్ని ఖూని చేయడమేనని ఆవేదన వ్యక్తపరిచారు.చంద్రబాబును రాజకీయంగా ఎదుర్కోన లేక రాష్ట్రంలో అల్లర్లుకు పాల్పడుతున్నారన్నారు.వైసీపీ ఎమ్మెల్యేలు,మంత్రులు రాష్ట్రాభివృద్ధిని మరిచి చంద్ర బాబునాయుడు,నారా లోకేష్ పర్యటనలను అడ్డుకోవడ మే సరిపోతుందన్నారు.యువగళంకు వస్తూన్న ప్రజా ధారణ చూస్తూంటే తాడేపల్లి ప్యాలెస్ వణుకుతుందని, అందుకే తెదేపా కార్యాక్రమాలను అడుకోవడం వైసీపీ ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు.మంత్రి సురేష్ బాధ్య త మరచి వీధిరౌడీలా వ్యవహరించడం దుర్మార్గం అన్నారు. వైసీపీప్రభుత్వం దళితలపై దాడులు చేసినప్పుడు మంత్రి సురేష్ ఎక్కడ ఉన్నారని,మంత్రి సురేష్‌ను వెంటనే మంత్రి పదవి నుంచి గవర్నర్ బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.పోలీసుల వైఫల్యమే దాడికి కారణమని మండి పడ్డారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీనివాసులు,బోయ-వాల్మీకీ సాధికార ఫెడరేషన్ నియోజక వర్గ అధ్యక్షులు కందుల ఓబుళపతి,మహిళ సాధికార సభ్యురాలు పెద్ద లక్ష్మమ్మ, ఎన్‌బికె ఫ్యాన్స్ ఆధ్యక్షులు పూల ఓబుళపతి, గ్రామ కమిటీ అధ్యక్షుడు బొమ్మయ్య,మైనార్టీ సెల్ అధ్యక్షులు టి.బాబా,నాయీ బ్రహ్మణ సాధికార ప్రతినిధి మంగళి అనంద్,రైతు సంఘం మండల అధ్యక్షులు రవీం ద్రరెడ్డి,తెదేపా నాయకులు చెన్నమ్మ,రామదాసు,అక్కులప్ప, అద్దెప్ప, గ్యాస్‌శీనా,చికన్‌వలి,మనోరంజన్,రాజారమేష్,మెకానిక్ మహేష్ మాల ఓబుళేసు తెలుగు యువత అధ్యక్షులు అంకె అనంద్ తదితరులు పాల్గొన్నారు.

జూదరులు అరెస్ట్ - రూ.3,650 స్వాధీనం

చిలమత్తూరు, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

పట్టుబడిన జూదరులను చూపుతున్న ఎస్ఐ

మండలంలోని కల్లు కుంట గ్రామ సమీపంలో జూదమాడుతున్న వారిని అరెస్ట్ చేసినట్లు ఎస్ఐ శ్రీనివాసులు తెలిపారు. జూదమా డుతున్నారన్న సమా చారం మేరకు పోలీసు సిబ్బందితో దాడులు జరిపి జూదమాడుతున్న ఐదు మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 3,650 రూపాయల నగదులో పాటు రెండు మోటర్‌సైకిళ్లు, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

కాశిరెడ్డి నాయన విగ్రహ ప్రతిష్టకు రండి

రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని ఆహ్వానించిన సర్పంచ్,గ్రామ ప్రజలు.

శ్రీశ్రీశ్రీ సద్గురు కాశిరెడ్డి నాయన పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే.

అనంతపురం రూరల్,ఏప్రిల్22ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం పూలకుంట గ్రామంలో మే 5వ తేదిన శ్రీశ్రీశ్రీ సద్గురు కాశిరెడ్డి నాయన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం గ్రామ సర్పంచ్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు నిర్వహించడం జరుగుతుండంతో ఈ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమానికి రావాలని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని ఆయన నివాసంలో శనివారం గ్రామ సర్పంచ్ కృష్ణారెడ్డి,రూరల్ మండల వైఎస్ ఎంపిపి చియ్యేడుకృష్ణారెడ్డి, గ్రామనాయకులు లక్ష్మిరెడ్డి, భాస్కర్‌రెడ్డి, నారాయణస్వామి,గ్రామ ప్రజలతో కలసి విగ్రహ ప్రతిష్టకు రావాలని ఆయనను ఆహ్వానించారు.అనంతరం విగ్రహ ప్రతిష్టకు సంబందించిన పోస్టర్లను విడుదల చేయించారు.

దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే రంజాన్ - మాజీ మంత్రి పల్లె

చిన్నారులకు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్న పల్లె

ఓబుళదేవరచెరువు, ఏప్రిల్ 22, ప్రభాతవార్త :

క్రమశిక్షణ, దాతృత్వం, ధార్మిక చింతనల కలయికే పవిత్ర రంజాన్ అని మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి అన్నారు. శనివారం రంజాన్ పండుగను పురస్కరించుకుని పల్లె ఓబీచెరువు మండల కేంద్రంలోని ముస్లింమైనార్టీకి చెందిన టిడిపి నాయకులు మండోజి ఆరీఫ్‌ఖాన్, అబ్లూహుసేన్, షబ్బీర్, షాను, పాత్రికేయులు షాజహాన్, సాదిక్ నివాసాలకు వెళ్లి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ రంజాన్ మాసంలో 29 రోజుల పాటు కఠోరమైన ఉపవాస దీక్షలతో అల్లాను ప్రార్థిస్తూ 30వ రోజైన శనివారం అత్యంత భక్తిశ్రద్ధలతో రంజాన్ పండుగను నిర్వహించుకుంటున్న ముస్లిం సోదర, సోదరీమణులకు ఈద్‌ముభారక్ తెలియచేస్తున్నానన్నారు. పవిత్ర దివ్య ఖురాన్ అవతరించిన ఈ మాసంలో కఠిన ఉపవాస దీక్షలకు రంజాన్ ఒక ముగింపు వేడుక అన్నారు. అల్లా యొక్క కృప, కటాక్షములు ప్రతి ఒక్కరిపై ఉండాలని ఆకాంక్షించారు. పల్లె వెంట కన్వీనర్ జయచంద్ర, మాజీ జడ్పిటిసి పిట్టా ఓబుళరెడ్డి, పీట్ల సుధాకర్, గంటా శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ కక్షలతో మల్బరి తోటపై విష ప్రయోగం

సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు బికె పార్థసారథి

చనిపోయిన పురుగులను పరిశీలిస్తున్న బీకె

రొద్దం ఏప్రిల్ 22 ప్రభాతవార్త:

రొద్దం మండలం కంబాలపల్లి సర్పంచ్ బీదనపల్లి మంజు మల్బరి తోటపై విష ప్రయోగం చేయడంతో పంట తుది దశలో ఉండడంతో రైతు మూడు లక్షల పంట నష్టపోయాలని తెలియజేశారు. అనంతరం విష ప్రయోగం చేసిన తోటను పరిశీలించి ఏమైన రాజకీయ కక్షలు ఉన్నప్పడు ముఖాముఖి తేల్చుకోవాలి తప్ప ఇలా రైతుల పోట్టకోట్టడం విష సంస్కృతి అంటూ హెచ్చరించారు.అంతేకాకుండ దీనిపై పోలిసులు కేసు నమోదు చేసి ఎవరైతే ఇలాంటి పనులకు శ్రీకారం చుట్టారో వారాకి తగిన బుద్ధి చేప్పాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు కార్యనార్వహక కార్యదర్శి జివిపినాయుడు, జిల్లా అదికారప్రతినిధి రోద్దం నరసింహులు, మహిళా అధ్యక్షరాలు సుబ్బరత్నమ్మ,నియోజకవర్గ కమిటీ అధ్యక్షులు చిన్నప్పయ్య, కన్వీనర్ నరహరి,ప్రధాన కార్యధర్శి మురళి,సర్పంచ్ మంజు, తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గోన్నారు.

అనంత రూరల్ మండలానికి రెగ్యులర్ ఎంపిడిఓను నియమిస్తారా

అనంతపురం రూరల్, ఏప్రిల్ 22 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం అన్ని మండల లాకంటే పెద్ద మండలంతో పాటు ఈ మండలానికి ఇద్దరు ఎమ్మెల్యేలు ప్రతినిత్యం వహించడం జరుగుతున్నఈ మండల పరిషత్ కార్యాయానికి మాత్రం రెగ్యులర్ ఎంపిడిఓను నియమిం చడంలోజిల్లా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరించడంతోరెగ్యులర్ అధికారి లేక అటు కార్యాలయ సిబ్బంది,అధికారులు,ఇటు ప్రజాప్రతినిధులు సతమతం అవడం జరుగుతుంది.గత పది నెల కాలంలో ఈ మండలానికి ఐదుగురుని ఇన్‌చార్జ్ ఎంపిడిఓలను నియమించడం జరిగింది తప్ప జిల్లా అధికారులు రెగ్యులర్ ఎంపిడిఓను మాత్రం నియమించడంలోజిల్లా అధికారులు ఎందుకు చోరవ చూపడంలేదో అర్థం కావడంలేదని పలుపురు నాయకులు,ప్రజలు వాపోవడం జరుగుతుంది.ఈ మండలానికి రావడానికి ఏ అధికారి మొగ్గు చూపడంలేద అనే సందేహం కలుగుతుందని నాయకులు వాపోవడం జరుగుతుంది ఎందుకు అంటే ఇక్కడకు వచ్చే అధికారి ఇద్దరు ఎమ్మెల్యే పరిధిలో పని చేయాలసి వస్తుంది ఒక ఎమ్మెల్యేకు అనుకూలంగా ఉంటే మరోక్క ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా ఉండాలిఇద్దరు ఎమ్మెల్యేలకు అనుకులంగా ఉంటుసర్దుకుపోయే మనస్సు ఉన్న అధికారిఅయితేనే ఇక్కడ పనిచేయగలడుఅనే ప్రచారం కుడా జరుగుతుంది.అంతే కాక ఇక్కడ 25 గ్రామ పంచాయితీలు 25 మంది సర్పంచులు,36 మంది ఎంపిటిసిలు కలిగిన అతి పెద్ద మండలం అయిన ఈ మండలానికి మాత్రం రెగ్యులర్ ఎంపిడిఓనునియమించకుండాజిల్లా అధికారులుగత కొన్ని నెలలుగా ఇన్‌చార్జ్ ఎంపిడిఓలతోనే కాలం సాగిస్తున్నారు.ఇప్పుడు ఉన్న ఇన్‌చార్జ్ ఎంపిడిఓ బాబాఫకృద్దీన్ అటు ప్రజాలకు,ప్రజాప్రతినిధులకు,ఇటు అధికారులకు అందుబాటులో ఉంటు ఎప్పటికి అప్పుడు సమస్యలను పరిష్కరిస్తు అందరితో కలిసి పోవడంతో బాబాఫకృద్దీన్‌నే రెగ్యులర్ అధికారిగా నియమించాలని అటు ప్రజలు,ప్రజాప్రతినిధులు కోరుతున్నట్లు సమాచారం.

సీయం గారు..హంద్రీనీవా కాలువ వెడల్పు హామీ ఏమైంది..?!

- సెల్ఫీ ఛాలెంజ్ విసిరిన ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్

వెడల్పు పనులు జరుగని హంద్రీనీవా ప్రధాన కాలువవద్ద సెల్ఫీ తీసుకున్న ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్

ఉరవకొండ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

ఎన్నికల సమయంలో ఇచ్చిన 98శాతం హామీలన్నింటినీ నెరవేర్చామని గొప్పలు చెప్పుకొంటున్న వైసీపీ ప్రభుత్వంకు హంద్రీనీవా కాలువ వెడల్పు హామీ ఎందుకు గుర్తులేదని ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ ఛైర్మెన్ పయ్యావుల కేశవ్ ప్రశ్నించారు. తెలుగుదేశం ప్రభుత్వంలో సాధించిన అభివృద్ధి, నేటి వైసీపీ ప్రభుత్వ హయాంలో నిర్లక్ష్యానికి గురైన వాటివద్ద టీడీపీ నేతలు సెల్ఫీలు దిగి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఉరవకొండ మండల పెద్దకౌకుంట్ల గ్రామంవద్ద వెడల్పుకు నోచుకోని, కనీసం సైడ్‌వాల్ కూడా నిర్మాణం జరగని హంద్రీనీవా ప్రధాన కాలువతో సెల్ఫీదిగి వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డికు మీ హామీ ఏమైందో చెప్పండి సర్ అంటూ ఛాలెంజ్ విసిరారు.

శ్రీతవళం వీరాంజనేయస్వామి ఎద్దుల తిరుణాలలో పాల్గొన్న ఎమ్మెల్యే

రాతి దూలాలు లాగుట కార్యక్రమంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే సిద్దారెడ్డి

తనకల్లు, ఏప్రెల్ 22, ప్రభాతవార్త:

మండల పరిధిలోని తవళం నందు ఈ నెల 21 నుండి 26వ తేది వరకు శ్రీ తవళం వీరాంజనేయస్వామి ఎద్దుల పరుస తిరుణాల, బ్రహ్మోత్సవాలలో కదిరి ఎమ్మెల్యే డాక్టర్ పివి సిద్దారెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వంహించడం జరిగింది. బ్రహ్మోత్సవాలలో భాగంగా నేడు నిర్వహిస్తున్న ఎద్దుల దూలం లాగుడు పోటీలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ తవళం వీరాంజనేయస్వామి బ్రహ్మో త్సవాలలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా బ్రహ్మో త్సవాలను నిర్వహిస్తున్న ఆలయ కమిటీ చైర్మెన్ చెన్నకేశవరెడ్డి, తొట్లిపల్లి సర్పంచ్ సురేష్‌కుమార్‌రెడ్డి, తవళం సర్పంచ్ శ్రీనివాసులు, సభ్యులను, ఈ కార్యక్రమానికి తోడ్పడుతున్న ప్రతి ఒక్కరినీ అభినందించారు. రైతాంగమంతా ఈ ఎద్దుల పరుషలో పెద్దఎత్తున పాల్గొని తమ వ్యవసాయానికి అవసరమైన ఎద్దులను విక్రయించడం ఆనవాయితీగా వస్తున్నదన్నా రు. స్వామివారి కరుణాకటాక్షం ప్రజలందరిపై ఉండాలని ఎమ్మెల్యే కోరుకుంటున్నా అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మే 2 నుంచి శ్రీ లక్ష్మినరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

-పోస్టర్లు విడుదల చేసిన ఈఓ కె.విజయ్‌కుమార్ సిబ్బంది

-8న శ్రీవారి కళ్యాణోత్సవం, 10న బ్రహ్మరథోత్సవం

బ్రహ్మోత్సవాల పోస్టర్లు, బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్, అర్చకులు, సిబ్బంది

ఉరవకొండ, ఏప్రిల్ 22 ప్రభాతవార్త

మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిళం శ్రీ లక్ష్మినరసింహస్వామి వారి బ్రహోత్సవాలు స్వస్తిశ్రీ శోభకృత్ నామ సంవత్సరం వైశాఖ శుద్ధ ద్వాదశి మంగళవారం మే 2వ తేదీ నుంచి 13 అష్టమి శనివారం వరకు జరుగుతాయని ఆలయ కార్యనిర్వహణ అధికారి కె.విజయ్‌కుమార్ తెలిపారు. శనివారం ఆయన పెన్నహోబిళంలో అర్చకులు, సిబ్బంది, భక్తులతో కలిసి బ్రహ్మోత్సవాల పోస్టర్లు, బ్రోచర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఈఓ కె.విజయ్‌కుమార్ మాట్లాడుతూ 2న ద్వాదశి మంగళవారం ఆమిద్యాల గ్రామం నుండి శ్రీవారి ఉత్సవమూర్తులు పెన్నహోబిళం చేరుతాయని అదేరోజు కలశస్థాపన జరుగుతుందన్నారు. 3న త్రయోదశి బుధవారం ధ్వజారోహణం, రాత్రి ప్రాకారోత్సవాలు, 4న చతుర్థశి గురువారం సింహవాహనోత్సవం, రాత్రి చంద్రప్రభ వాహనోత్సవం, 5న పాడ్యమి శుక్రవారం రాత్రి గోవాహనం, శేషవాహనోత్సవాలు జరుగుతాయని తెలిపారు. 6న పాడ్యమి శనివారం రాత్రి హంస వాహనోత్సవం, 7న తదియ ఆదివారం రాత్రి హనుమంత వాహనోత్సవం, 8న తదియ సోమవారం రాత్రి గరుడ వాహనోత్సవం, అనంతరం కళ్యాణం, 9న చవితి మంగళవారం ఉదయం సూర్యప్రభ వాహనోత్సవం, రాత్రి ఐరావత వాహనోత్సవం జరుగుతాయన్నారు. 10న పంచమి బుధవారం ఉదయం 10 గంటలకు మడుగుతేరు, సాయంత్రం దూళోత్సవం జరుగుతుందని, 11న షష్ఠి గురువారం రాత్రి అశ్వవాహనోత్సవం, 12న సప్తమి రాత్రి ధ్వజా అవరోహణం, అనంతరం శయనోత్సవం జరుగనుండగా 13న అష్టమి శనివారం ఉత్సవ విగ్రహాలు ఆమిద్యాలకు తరలివెళ్లడంతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు ఎ.ఎన్.ద్వారకనాధాచార్యులు, యం.బాలాజీ, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

రాజకీయంగా ఎదుర్కొనలేక దాడులకు పాల్పడుతున్న వైకాపా - మాజీ మంత్రి పల్లె

మాజీ మంత్రి పల్లె

పుట్టపర్తిటౌన్, ఏప్రిల్ 22, ప్రభాతవార్త

టిడిపి అధినేత చంద్రబాబు పర్యటనకు ప్రజాదరణను చూసి రాజకీయంగా ఎదుర్కొనలేక వైసిపి నాయకులు రాళ్ళతో దాడులు చేయడం పిరికిపంద చర్య అని మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి విమర్శించారు. శనివారం ఆయన పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ, జడ్ ప్లస్ భద్రత ఉన్న మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేతపై ఎర్రగొండ పాళ్యంలో దాడులకు దిగడం శోచనీయమన్నారు. ఈ సంఘటనను తాముతీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. వైసిపి ప్రభుత్వం రాష్ట్రంలో శాంతి భద్రతలు కాపాడడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఇందులో పోలీ సుల వైఫల్యం కూడా ఉందన్నారు. రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలివేసిన చంద్రబాబు,లోకేష్ పర్యటనలను అడ్డుకోవడమే ధ్యేయంగా మంత్రులు, ఎమ్మెల్యేలు వ్యవహరిస్తున్నారని మండి పడ్డారు. ఆదిమూలపు సురేస్ ఒక బాధ్యత గల మంత్రిగా ఉంటూ వీధి రౌడీల వ్యవహరించడం సిగ్గు చేటన్నారు. ప్రజలు వీరి వికృత చేష్టలను గమనిస్తున్నారని తగిన సమయంలో ఈ ప్రభుత్వానికి బుద్ధి చెబుతారన్నారు.

భక్తి శ్రద్ధలతో రంజాన్ వేడుకలు

డి.హిరేహాళ్ ఏప్రిల్ 22 ప్రభాతవార్త



ఈద్గా వద్ద ప్రార్థనలు చేస్తున్న ముస్లిం సోదరులు

ముస్లిం సోదరులు పవిత్రమైన రంజాన్ పండుగను ఈద్గాల వద్ద మత గురువులు, పెద్దలతో కలసి ప్రశాంతమైన వాతావరణం లో భక్త శ్రద్ధలో ఘనంగా జరుపుకున్నారు. రంజాన్ పండుగను పురస్కరించుకుని శనివారం డి.హిరేహాళ్ మండల కేంద్రంలోని ఈద్గా వద్ద పెద్ద దాదాకలందర్ వారి గురువులు, మండల మైనార్టీ నాయకుడు రహంతుల్లా, వలి, ఖాశీంపీరా తదితర ముస్లిం సోదరులతో కలసి ప్రార్థనలు చేశారు. మండల వ్యాప్తంగా ముస్లిం సోదరులు ఉదయం ఈద్గాల వద్దకు, మసీదులకు చేరుకుని ప్రార్తనలుచేసి అందరికి రంజాన్ పండుగ సుభాకాంక్షలు తెలిపారు. కుల, మతాలకు అతీతంగా హిందు సోదరులకు ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపి ఆలింగనం చేసుకున్నారు. ఈసందర్భంగ